జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 158 విశాఖపట్నం మంగళవారం 22 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00

# మేకపాటి గౌతమ్‌రెడ్డి హఠాన్మరణం



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి(50) హఠాన్మరణం చెందారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. వైద్యులు గౌతమ్‌రెడ్డిని ఐసీయూలో చేర్చి అత్యవసర సేవలు అందించినా ప్రాణాలు దక్కలేదు. దీంతో ఆసుపత్రి వైద్యులు భార్యకు సమాచారం అందించారు. కాగా మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి కుమారుడు గౌతమ్‌రెడ్డి. 1971 నవంబర్2న జన్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి ఇంగ్లాండ్‌లోని మాంచెస్టర్ యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ పూర్తి చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికలతో గౌతమ్ రెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు. నెల్లూరు జిల్లా అత్మకూరు నియోజకవర్గం నుంచి తొలిసారి పోటీ చేసి గెలుపొందారు. రెండుసార్లు ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే వారం రోజులపాటు దుబాయ్‌లో పర్యటించిన మేకపాటి ఆదివారమే హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. ఇటీవలే కోవిడ్ బారిన పడి కూడా కోలుకున్నారు.



## గౌతంరెడ్డికి చంద్రబాబు నివాళి

ఏపీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఈరోజు ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ రోజు సాయంత్రం వరకు జూబ్లీహిల్స్‌లోని నివాసంలోనే ఆయన పార్థివ దేహాన్ని అభిమానులు, నేతల సందర్శనార్థం ఉంచుతున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గౌతమ్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపారు. గౌతమ్‌రెడ్డి మృతి తనను కలచి వేసిందని, ఎంతో భవిష్యత్ ఉన్న మేకపాటి మృతి బాధాకరమని చెప్పారు. తక్కువ కాలంలో సమర్థుడిగా పేరుతెచ్చుకున్నారన్నారు. హుందాగా రాజకీయం చేశారన్నారు. గౌతమ్‌రెడ్డి కుటుంబసభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మేకపాటి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం జగన్



మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కుటుంబాన్ని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరామర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేగ, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డిని హత్తుకుని ఓదార్చారు. రేపు ఉదయం 6 గంటలకు మేకపాటి గౌతమ్ రెడ్డి పార్థివదేహం నెల్లూరు చేరుకోనుంది. రేపు సాయంత్రం వరకు నెల్లూరులోని ఆయన నివాసంలో సందర్శన కోసం ఏర్పాటు చేస్తున్నారు. గౌతమ్ రెడ్డి కుమారుడు అర్జున్ రెడ్డి అమెరికా నుండి రేపు మధ్యాహ్నం నెల్లూరుకి రానున్నారు. బుధవారం ఉదయం స్వగ్రామమైన మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. మరోవైపు బ్రాహ్మణపల్లి గ్రామంలో బుధవారం జరగబోయే మేకపాటి గౌతమ్ రెడ్డి అంత్యక్రియల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణాపురం జవహర్ నవోదయ కళాశాలలో సీఎం జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ఏర్పాట్లను అధికార యంత్రాంగం పరిశీలించింది.

## రెండురోజులపాటు సంతాప దినాలు..

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి హఠాన్మరణంపై ముఖ్యమంత్రి వైయస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషాదంలో మునిగిపోయారు. విషయం తెలియగానే అయన వివరాలు అడిగితెలుసుకున్నారు. హైదరాబాద్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి, టీటీడీ ఛైర్మన్ వై.విసుబ్బారెడ్డి, చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సాలోమన్ ఆరోకియా రాజ్, రేవు ముత్యాలరాజు, ధనుజంయ్ రెడ్డిలతో ముఖ్యమంత్రితో తన నివాసంలో సమావేశమయ్యారు. గౌతంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. చిన్ననాటినుంచే తనకు బాగా పరిచయమంటూ ముఖ్యమంత్రి ఆవేదనలో మునిగిపోయారు. ఒక స్నేహితుడినే కాకుండా సమర్థుడైన మంత్రిని, విద్యాధికుడ్ని కోల్పోయానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## అనుబంధ సంఘాల నియామకాలు చేపట్టిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) తమ అనుబంధ సంఘాల నియామకాలను వేగవంతం చేసింది .విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు బహుజన ఆధ్వర్యంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు చేతుల మీదుగా విజయవాడ పార్లమెంటు (పార్స్) పరిధిలో వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులను మరియు మరియు సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. (మిగతా 2లో..)

## ఏపీ ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసింది: ఎంపీ జీవీఎల్



విజయవాడ: ఏపీ ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసిందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థను సరిగా చేయంకపోవడవేం కారణమన్నారు. ఏపీలో అనేక జాతీయ రహదారులను కేంద్రం అభివృద్ధి చేస్తోందని చెప్పారు. అలాగే వచ్చే ఏడాదిలో సుమారు రూ.5 వేల కోట్లను కేంద్రం ఇవ్వనుందన్నారు.

## తూర్పు నౌకాదళ కేంద్రంలో రాష్ట్రపతి ఫ్లీట్ రివ్యూ



విశాఖపట్నం: విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్రపతి ఫ్లీట్ రివ్యూ ఘనంగా జరిగింది. నావికా దళాలు త్రివిధ దళాల అధిపతి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌కు ఘనంగా గౌరవ వందనం చేశాయి. 22లో భాగంగా నౌకాదళానికి చెందిన రెండు నౌకాదళాలను, యుద్ధనౌకలు, కోస్ట్ గార్డ్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌తో కూడిన 60 నౌకలు, 10 వేల మంది సిబ్బందితో కూడిన జలాంతర్గాములకు సంబంధించిన నౌకాదళ శక్తిసామర్థ్యాలను రివ్యూ చేశారు.భారత దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న దశలో జరిగిన ఈ 12వ ఫ్లీట్ రివ్యూ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ... "కోవిడ్-19" మహమ్మారి సమయంలో నేవీ పాత్ర శ్లాఘనీయం. స్నేహపూర్వక దేశాలకు వైద్య సహాయం అందించారు. అలాగే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులు, విదేశీ పౌరులను తరలించారు" అని పేర్కొన్నారు.అంతేకాదు భారత నౌకాదళం నిరంతర నిఘా, సంఘటనలపై సత్వర ప్రతిస్పందన, అలుపెరగని ప్రయత్నాలు సముద్రాల భద్రతను కాపాడుకోవడంలో అత్యంత విజయవంతమైందని రాష్ట్రపతి చెప్పారు. ఈ మేరకు సాయుధ దళాల సుప్రీం కమాండర్ మాట్లాడుతూ.. "నౌకలు, విమానాలు, జలాంతర్గాముల అద్భుతమైన కవాతు ప్రదర్శించింది. ఎలాంటి ఆకస్మిక పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సన్నద్ధతను కూడా ఈ కవాతు ప్రదర్శించింది" అని చెప్పారు.ప్రపంచ వాణిజ్యంలో ఎక్కువ భాగం హిందూ మహాసముద్ర ప్రాంతంలోనే జరుగుతోందని మన వాణిజ్యం, ఇంధన అవసరాలలో గణనీయమై భాగం మహాసముద్రాల ద్వారానే తీరుతుందని కోవింద్ స్పష్టం చేశారు. భారత నావికాదళ నౌకలు, జలాంతర్గాములు, విమానాలు, మన సముద్ర శక్తికి సంబంధించిన ఇతర అంశాల సంసిద్ధతను సమీక్షిస్తున్నందుకు తాను చాలా సంతోషిస్తున్నాని చెప్పారు. భారత నావికాదళం మరింత స్వావలంబనగా మారుతోందని అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' చొరవలో ముందంజలో ఉందని కూడా ఆయన వెల్లడించారు. భారతదేశం అణు జలాంతర్గాములను నిర్మించడం చాలా గర్వించదగ్గ విషయంగా రాష్ట్రపతి కోవింద్ పేర్కొన్నారు. అంతేగాక 1971 యుద్ధ సమయంలో విశాఖపట్నం నగరం అద్భుతమైన సహకారం అందించిందని చెప్పారు.

## జగనన్న తోడు కార్యక్రమం వాయిదా..!



అమరావతి: ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖల మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆకస్మిక మరణంతో 22వ తేదీ మంగళవారం నాడు నిర్వహించ తలపెట్టిన 'జగనన్న తోడు' మూడవ విడత సాయం అందజేత కార్యక్రమాన్ని ఫిబ్రవరి 28 (సోమవారానికి) కి వాయిదా వేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ, కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 28 నుంచి జగనన్న తోడు లబ్ధిదారుల వడ్డీ సొమ్మును తిరిగి బ్యాంకుల్లో వారి ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. మేకపాటి గౌతమ్ రెడ్డి మృతికి సంతాప సూచనగా రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల సంతాప దినాలను ప్రకటించిందని, స్వర్గీయ మంత్రి స్వగ్రామం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో నిర్వహించ తలపెట్టిన అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.




## పొన్నూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ గా చిల్లర నాగరాజు



పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ గా చిల్లర నాగరాజు నియమితులయ్యారు . శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య చొరవతో తనకు ఈ పదవి వచ్చిందని నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రాలను కమిషనర్ డాక్టర్. ఎన్. రాధ చేతుల మీదగా అందుకున్నారు.నియామకానికి సహకరించిన ఆకుల వెంకటేశ్వరరావు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం

పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజా పలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "బహుళ భాషా అభ్యసనానికి సాంకేతిక వినియోగం: సవాళ్లు, అవకాశాలు" అనే ఇతివృత్తంతో 2022 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించాలని యునెస్కో పిలుపునిచ్చిందన్నారు. విద్యార్థులకు వీలైనంతవరకు మాతృభాషలోనే విద్యాభ్యాసం జరగాలన్నారు. 2020 ఫిబ్రవరిలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) నిర్వహించిన ఓ సర్వేలో 83 వేల మంది విద్యార్థుల్లో దాదాపు 44శాతం తమ మాతృభాషలో ఇంజినీరింగ్ చదివేందుకు ఆసక్తి చూపుతూ ఓటు వేశారని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో వందలాది భాషలు, వేలాది మాండలికాలకు నిలయమని, భాషా సాంస్కృతిక వైవిధ్యమే ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేక స్థానాన్ని కట్టబెట్టిందని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేసారు.

## మాతృ భాషకు రాజసం!

ఎందరిని అమ్మా అని పిలిస్తే
జన్మనిచ్చిన అమ్మకు సాటిఔను!

ఎన్ని భాషలు నేర్చుకుంటే
అమ్మఒడిలో నేర్చిన అమ్మ భాషకు
అది మనకు తెలుగైనా
మరొకరికి వారిభాషలో నైనా
ఏ రాష్ట్రమైనా ఏ దేశమైనా
ఎవరి భాష వారికి తల్లిగా
ఆ భాషకు వారే బిడ్డలు కదా!

ఏదేశమేగినా ఏ బాష నేర్చినా
నీ భాష నీదిగా మాట్లాడితే,
దేశ భాషలందు తెలుగు
లెస్సయని పల్కిన రాజసం
రాజబాషగా రాజిల్లదా-అది
అధికార భాషయై విరాజిల్లదా!
ప్రజల నాల్కల నడయాడితే
అపుడే కదా భాషావైభవం!

ఎందరో సాహితీ మూర్తుల
ప్రతిభాంకితం సొగసులల్లిన
పదపదాల ప్రయోగితమై
పరిమళంచె భాష దశ దిశలా !

విస్మరించిన మాతృ భాషా
తిరోగమానానికి భాషాంతర
ప్రేమికుల వ్యామోహం
నిజంకాదా?

అది అమ్మ బడిలో అమ్మ ఒడిలో
అక్షర మార్పిడికి గురుకుటుంబలే
మూలం సాక్ష్యం మస్సాక్షిగా !

బడుగులపైనే బలవంతపు
మాతృ భాషాదోషాలు
అవి అచ్చులు దాటని
హల్లుల సరిహద్దుల్లోనే పాఠాలు!

పరభాషా విధానాలనైనా
మనభాషకూ అన్వయిస్తే
జాతీయ హోదాకేం తీసిపోక
విశ్వభాషలందు మేటియగును!

జనపదాలన్నీ జానపదులై
జనంలో నాట్యం చేస్తుంటే
అవి యాసకో పేర మాండలికమై
భాషాకోవిదుల సరికొత్త బాష్యం!

మాతృ ప్రేమకు మాతృ భాషకు
మాతృ భూమికి మాతృక
మాతృత్వపు మాధుర్యమే!

అది ప్రతి ఇంటా అడుగులేస్తూ
పలుకులౌతూ చదువులైతే
అప్పుడేకదా త్రిమాతృకాలకు
జీవనదీ జ్ఞాన ప్రవాహం!

**దాసన్నగారి కృష్ణమూర్తి**
**మహాబోధి సాహిత్య వేదిక**

## పంట కాలువలో పడిన దివ్యాంగుడు మృతదేహం లభ్యం



పి. గన్నవరం: ప్రజా పాలన ప్రతినిధి: పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామంలో చింత రవి (26) అనే దివ్యాంగుడు శని వారం రాత్రి 8 గంటల సమయంలో తన మూడు చక్రాల వాహనం పై పంటకాలువ ఏటిగట్టు పై వెళుతూ అదుపుతప్పి తన మూడు చక్రాల వాహనం తో సహా పంట కాలువలో పడి గల్లంతయ్యాడు. యువకుడు కోసం వెంటనే స్థానిక యువకులు గాలింపు చర్యలు చేపట్టగా మూడు చక్రాల వాహనం మాత్రమే లభ్యమైంది. సోమవారం సాయంత్రం యువకుడు మృతదేహం మొండెపులంక వద్ద దొరకడంతో స్థానికులు బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. దివ్యాంగుడు తండ్రి పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు నమోదు చేయగా కానిస్టేబుల్ వచ్చి రిపోర్ట్ తీసుకుని వెళ్లాడు తప్ప యువకుడు గాలింపు చర్యల్లో పోలీసులు గానీ అధికారులు గానీ ఏ విధమైన గాలింపు చర్యలు చేపట్టలేదు. స్థానిక యువకులు బంధువులు మాత్రమే యువకుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారనివారు ఆరోపించారు.

### పాఠశాలల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజా పాలన ప్రతినిధి) :మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు మాతృ భాష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భాష ఉచ్చారణ రాయటం చదవటం తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మాతృభాషపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: తాసిల్దార్ రత్నం



పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజా పాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పొన్నూరు తాసిల్దార్ రత్నం అన్నారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఆయా గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను విని వినతులను స్వీకరించారు.సత్వరమే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్పందన కార్యక్రమం లో మండలంలోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి గౌతమ్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించిన వైసీపీ నేతలు



పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అకాల మరణం పొందిన సందర్భంగా పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు గౌతమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మ లీల, బొద్దులూరి రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రూత్ రాణి, ఆకుల వెంకటేశ్వరరావు, ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ నాగసూరి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ బోయిన శివ నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను పాఠ్యాంశాల్లో చేర్చడం అభినందనీయం:

### ఏ.పి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్




చిలకలూరిపేట:(ప్రజా పాలన)గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలను, వారి హక్కులను పాఠ్యాంశ పుస్తకాలలో ప్రవేశపెట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ వాడ్రేవు చిన వీరభద్రుడు ఆదివారం విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా స్వయంగా ఆయన తెలపడం పట్ల ఏ.పి గిరిజన సంఘాల ఐక్య వేదిక తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఏ.పి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ తెలిపారు. సోమవారం తన సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిర్సాముండా,సంత్ సేవాలాల్ తో పాటు మరికొందరు నాయకులు బ్రిటిష్ వారి పై పోరాటం చేయటామే కాకుండా గిరిజనులను వారి నుంచి కాపాడారని అటువంటి నాయకులను గురించి మరచిపోకుండా పాఠ్యంశాలలో చేర్చ వలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నేటితరం యువతలో కొంత అయిన మార్పుచెంది వారిని ఆదర్శంగా తీసుకోవచ్చాని ఆయన ఆశాభావ వ్యక్తం చేశారు.గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ దినిపైన పునరాలోచన చేయని నాయక్ విజ్ఞప్తి చేశారు.

## గౌతమ్ రెడ్డి మరణం కలచివేసింది: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం వార్త తనను కలచివేసిందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గౌతమ్ రెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాల మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా గౌతమ్ రెడ్డి పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావడంతో పాటు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలను కూడా తీసుకొచ్చేందుకు ఆయన కృషి చేశారని ,ఆయన సేవలను కొనియాడారు.ఆయనలేని లోటును ఎవరు భర్తీ చేయలేరని అన్నారు. తదనంతరం గౌతమ్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ఎండి జలాలుద్దీన్ బాబా, వేంద్ర విజయదుర్గ, ఆకు %శ్రీ%ల సుబ్బలక్ష్మి, తోట భోగయ్య, పిల్లి ముసలయ్య, కందిగట్ల ఎడ్వర్డ్ ,తిరుమాని ధనుంజయ, చెల్లుబోయిన సూర్యప్రకాశ్, కొప్పర్తి వీర రాఘవులు, మాదిరెడ్డి శ్రీనివాస్, చిగురుపాటి సందీప్, బొబ్బిలి శేషగిరి, చిగురుపాటి సందీప్, నల్లం రాంబాబు తదితరులు ఉన్నారు.

## ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలనే లక్ష్యంతో పని చేద్దాం: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన :మార్చ్ 1న మహాశివరాత్రి సందర్భంగా జరగనున్న కోటప్పకొండ తిరునాళ్ళ నేపథ్యంలో ఇవాళ 2వ సన్నాహక సమావేశం కోటప్పకొండ లో జరిగింది. కలెక్టర్ వివేక యాదవ్ , శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జేసి లు దినేష్ కుమార్ , శ్రీధర్ రెడ్డి, డీఎస్పీ విజయభాస్కర్ రావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు చివరి సన్నాహక సమావేశం ఉంటుందని ఈ లోపు తుది దశలో ఉన్న పనులు అన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కోటప్పకొండ మహాశివరాత్రి పండుగ లక్షల మంది భక్తులు వస్తారని..సామాన్యులకు మంచి దర్శనం అందాలనే లక్ష్యంతోనే అందరం పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి పండుగను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ లేకుండా ఉంటేనే సగం పండుగ విజయవంతం అయినట్లే అని అన్నారు. ఇబ్బందిగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాత్రిపూట ఇంకా ఎక్కువ నిఘా పెట్టలన్నారు. శానిటేషన్ పరంగ ఎక్కడ ఇబ్బంది లేకుండా చేయాలని సూచించారు.. ఈ నెల 26 తేదీ మరల సమీక్షా సమావేశాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తీ చెయ్యాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసా రావు , కొండ కావూరు సర్పంచ్ నాగిరెడ్డి, ఈఓ రామ కోటి రెడ్డి , ఆర్డీఓ శేషి రెడ్డి , జెడ్పీ సీఈఓ శ్రీనివాస రెడ్డి , తహశీల్దార్ రమణా నాయక్ , జమీందార్ , పమిడిమర్రు సర్పంచ్ శ్రీనివాస రావు , ఎంపీటీసీ సేతు .. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి



భీమవరం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) :అందరికీ ఇల్లు పథకంలో భాగంగా వీరవాసరం మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు, పట్టాలను అందించామని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సూచించారు. సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో తహసిల్దార్ వేడిది సుందర్రాజు, హౌసింగ్ డిఈ వెంకటరమణలతో గృహ నిర్మాణంపై సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరవాసరం మండలంలో 1924 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ,పట్టాలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఒక్కొక్క ఇంటికి రూ లక్ష 80వేల నిధులను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు సొంతింటికి యజమాని కావాలని కోరారు. ఇప్పటికే కొన్ని లే అవుట్లను ఇంటి నిర్మాణానికి సిద్ధం చేయడం జరిగిందని మిగిలిన లే అవుట్లకు దాళ్వా కోతలు అనంతరం పూడిక పనులు చేపడతామని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో అన్ని మౌలిక వసతులను లబ్ధిదారులకు కల్పిస్తున్నామని కాబట్టి లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు ముందుకురావాలని శాసనసభ్యులు కోరారు.

## అనుబంధ సంఘాల నియామకాలు చేపట్టిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...

(మొదటి పేజీ తరువాయి)



నూతనంగా నియమితులైన అధ్యక్షులు మరియు సభ్యులను విచ్చేసిన పార్టీ అనుబంధ సభ్యులు అభినందనలు తెలియజేశారు నూతనంగా నియమితులైన సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా శక్తివంచన లేకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి అతి తక్కువ కాలంలో విజయవాడలో పార్స్ ను పార్లమెంట్ పరిధిలో అగ్రస్థానంలో ఉండేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదల పై పన్నుల భారాన్ని మోపుతున్నారు



నరసరావుపేట.ప్రజాపాలన :బిపనులు లేక సామాన్యుడు ఇబ్బందులు పడుతుంటే వాళ్ల పై పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుడిని విడిగుందద్దులు గుందద్దతున్నారని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక 12 వార్డ్ లో గంగమ్మ గుడి వద్ద నుండి జరిగిన ప్రజా చైతన్య యాత్రలో నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను,ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొడుతుంది పాలన రాదు,చెబితే వినరు, నిధులు తీసుకురారు పైశాచికత్వ పరిపాలనలో వైసీపీ పార్టీ ఉందన్నారు.అధికారం వచ్చిన కొత్తలో రంగుల పిచ్చితో వైసీపీ పార్టీ దాదాపుగా మూడు వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేశారు.వైసీపీ పాలనలో అంతా రివర్స్.రివర్స్.. రివర్స్ లో... నడుస్తోంది అని ఎద్దేవా చేశారు.కొడాలి నాని ప్రస్తుత మంత్రి చంద్రబాబు నాయుడు గారి బిక్షతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈరోజు మంత్రి గా ఉన్నాడు అంటే ఒక్కసారి చంద్రబాబు నాయుడు ని విమర్శించే ముందు కొడాలి నాని ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీకి కబ్జాలు రావు,దౌర్జన్యాలు చేయడం రాదు తెలిసినది ఒక్కటే అభివృద్ధి మాత్రమే అని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామా, గ్రామాన 90% సిమెంట్ రోడ్లు వేశామని అన్న నందమూరి తారకరామారావు గారు ఆనాడు ఇచ్చిన ఇళ్లకు ఈనాడు జగన్ రెడ్డి పన్ను వేస్తాడంటా? అని ప్రశ్నించారు.పరిశ్రమలు రాష్ట్రం వదిలి వెళ్ళి పోయాయి కంపెనీలు రావు, ఉద్యోగాలు లేవుని రావాలి జగన్ కావాలి జగన్ అంటూ ఒక్క ఛాన్స్ మాయలో పడి రాష్ట్ర ప్రజానీకం మోసపోయి ఈనాడు పోవాలి జగన్. దిగిపోవాలి జగన్ అంటున్నారన్నారు.నవంబర్ 19 న అసెంబ్లీ సభలో మన నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు చేసిన శబదం అందరూ గుర్తుపెట్టుకుని మన చంద్రబాబు ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు అందరూ కలసికట్టుగా అహర్నిశలు కష్టపడి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రంట్ వారియర్స్ కు ఘన సన్మానం



చిలకలూరిపేట:(ప్రజా పాలన)మండల కేంద్రమైన యడ్లపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సోమవారం ఉదయం చైల్డ్ రైట్స్ అండ్ యు సహకారంతో పీపుల్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డవలప్మెంట్ ఆధ్వర్యంలో కోవిడ్ కాలంలో ప్రాణాలను లెక్కచేయక ముందువరుసలో వుండి వైద్య సేవలు అందించిన వైద్య ఆరోగ్య సిబ్బందిని సత్కరించటం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యడ్లపాడు మండలానికి సంబంధించిన 50 మంది వైద్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యడ్లపాడు తహసీల్దార్ జె. శ్రీనివాసరావు మండల అభివృద్ధి అధికారిణి పి.మాధురి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కోవిడ్ కాలంలో ఫ్రంట్ వారియర్స్ గా ప్రజలకు సేవలు అందించిన వైద్య సిబ్బందిని గుర్తించిన సంస్థ వారిని ఆమె అభినందించారు. ఈ సత్కారం వల్ల ఇంకా ఎక్కువగా పనిచేయాలనే సంకల్పం కలుతుందన్నారు. కార్య క్రమం లో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్, రెవిన్యూ అధికారిని అనూరాధ, ఇన్ చార్జ్ కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్రీనివాసరావు, సంస్థ ప్రతినిధులు గేరా నళిని, గేరా రాజకుమార్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్స్ ఎన్జీవోస్ విభాగానికి స్టేట్ సెక్రటరీగా పిల్లి రాజు నియామకం



గుంటూరు ఫిబ్రవరి21 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) అనుబంధ విభాగమైనఎన్జీవోస్ విభాగానికి పిల్లి రాజు స్టేట్ సెక్రటరీ గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన పార్స్ అనుబంధ విభాగమైన ఎన్జీవోస్ విభాగానికి కి స్టేట్ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిల్లి రాజు, రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని బలోపేతం చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లి రాజు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



గుంటూరు .. ప్రజాపాలన :నరసరావుపేట మున్సిపాలిటీ ఏర్పడి వంద సంవత్సరాలు దాటిన చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించకపోవడం దురదృష్టకరమని గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీ రయ్య మాదిగ అన్నారు . సోమవారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగా సంజయ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎంపీలకు ఎమ్మెల్యేలకు ,ఎమ్మెల్సీలకు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులకు భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ అమలు పరిచిన విధంగా నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పదవి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని. ఈ విషయమై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారని మీ రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ అధ్యక్షులు గుండాల రమేష్ మాదిగ, మండల అధ్యక్షుడు పెనమలూరు నాగేంద్రబాబు, గౌరవ అధ్యక్షులు లు జొన్నలగడ్డ ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# మేకపాటి గౌతమ్ రెడ్డికి గన్నవరం ఎమ్మెల్యే వంశీ నివాళులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి, ఫిబ్రవరి21:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య ఐటీ శాఖామాత్యులు శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి గారి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది ఈ వార్త నామనస్సుకు చాల బాధ కలిగిస్తుంది నాయకుడిగా మంత్రిగా గౌతమ్ రెడ్డి గారు రాష్ట్రానికి విశేషమైన సేవలందిస్తున్నారు ఇటీవల విదేశీ పర్యటన ద్వారా రాష్ట్రానికి ఆర్థిక ప్రయోజనాలను కలిగించారు పెట్టుబడులను రప్పించేందుకు ఎప్పుడు కృషి చేస్తుండేవారు రాష్టానికి ఆయన మరణం తీరని లోటు శ్రీ గౌతమ్ రెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్.

# శీలం నాగులు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వర్ల



పామర్రు, ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి21: మొవ్వ మండలం జేజే నగర్లో శీలం నాగులు చని పోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పామర్రు నియోజకవర్గంటీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా వారితో పాటు నియోజకవర్గ నాయకులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పరస్పర అవగాహన, సర్దుబాటులతో..

# దాంపత్య జీవితం ఆదర్శప్రాయం




చీరాల : పరస్పర అవగాహన, సర్దుబాటులతో, దాంపత్య జీవితం ఆదర్శప్రాయం అవుతుందని,ఆధ్యాత్మికత, ఆత్మవిశ్వాసంతోనే సంపూర? ఆరోగ్యం సాధ్యపడుతుందని, శ్రీ సత్యసాయి ధ్యానమండలి వ్యవస్థాపక అధ్యక్షులు, పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ హితవు పలికారు.శ్రీ సత్య సాయి ధ్యానమండలి, చీరాల శాఖ వారి ఆధ్వర్యంలో, ఎన్ వి ఎస్ అండ్ ఎస్ జె ఆర్ కళ్యాణ మండపంలో, ఏర్పాటుచేసిన సూర్యకుమారి మాతాజీ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎన్విఎస్ అండ్ ఎస్జెఆర్ కళ్యాణ మండపంలో, సూర్యకుమారి మాతాజీ సంస్మరణ సభ, ఆధ్యాత్మికత,సంపూర? ఆరోగ్యం, ఆదర్శ దాంపత్య జీవితం, అనే అంశాలపై అవగాహన సదస్సులు, ఘనంగా జరిగాయి.గత 28 సంవత్సరాల నుండి, యోగామార్గంలో పయనిస్తూ, కొన్ని లక్షల మందిని యోగమార్గంలో నడిపిన, చీరాలశాఖ శ్రీ సత్య సాయి ధ్యాన మండలి సేవలు, స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. నిత్య సాధన కేంద్రం భావనారుషి దేవాలయం నుండి ఎన్వియస్ అండ్ ఎస్జెఆర్ ఆర్యవైశ్య కల్యాణమండపం వరకు, శాంతిర్యాలీ కనుల ఘనంగా జరిగింది.ఈ సందరరేగా నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. తొలుత అతిధులతో సహా అందరూ, సూర్యకుమారి మాతాజీ ఫ్లెక్సీ చిత్రపటానికి పూలుచల్లి, ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు. నిత్యసాధన కేంద్ర కన్వీనర్ దోగుపర్తి వెంకట సురేష్ పర్యవేక్షణలో, నిత్య సాధన గురూజీ ఎస్.నాగరాజు సభాధ్యక్షత వహించగా, వేటపాలెం బిబిహెచ్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రంమల్లేశ్వరరావు ఉపన్యాసకులుగా వ్యవ హరించారు. శివ కేశవ గురూజీ, దోగుపర్తి సురేష్, అచ్యుత వెంకట సుబ్బారావు, చుండూరుశ్రీనివాసరావు తదితర చీరాలధ్యానుల పర్యవేక్షణ లో కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల : చీరాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, జరిగిన ఉచిత కంటివైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కారంచేడు ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో, లయన్స్ సర్వీస్ ట్రస్ట్ భవనము నందు, ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 173 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితముగా మందులు అందజేశారు. వీరిలో 83 మందికి ఆపరేషన్ లు అవసరమైనవని, వైద్య బృందం నిర్ధారణ చేసారని, వీరందరికి ఉచితముగా, ఆపరేషన్లు చేయిస్తామని,అధ్యక్షులు నెరేళ్ల రాముడు తెలిపినారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నెరేళ్ల రాముడు, కార్యదర్శి తవ్వా రామకృష?, కోశాధికారి పసుపు లేటి శ్రీనివాసరావు, మారుటూరి రాఘవేంద్రరావు, పన్నెం మోహనరావు, సంకా చంద్రమౌళి, గుంటూరు రామమోహనరావు, ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యశాల వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27వ తేదీన కార్పెంటర్ అసోసియేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలి: తుర్లపాటి వెంకట నగేష్



చిలకలూరిపేట: (ప్రజా పాలన)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్స్ యూనియన్ నూతన సంవత్సర 2022 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అతదుపరి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27 వతేదీన రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం గుంటూరులోని అరండల్ పేట నాలుగో లైన్ లో గల విశ్వబ్రాహ్మణ సమాజం కార్యాలయం నందు జరుగుతున్నదని నాయకులు సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి కార్పెంటర్ నిర్వాహకులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుర్లపాటి వెంకట నగేష్ .కాళాహస్తి వెంకటేశ్వరరావు. ఖదర్ బాబ ఇబ్రహీం. సుభాణి .బాబు.బాబురావు తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పై స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు




రాజమండ్రి రూరల్ :ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ మండల బీజేపీ ఆధ్వర్యంలో త్రాగునీటి సమస్య పై స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేత రాజమండ్రి రూరల్ మండల బీజేపీ ఆధ్వర్యంలో కాతేరు గ్రామ పంచాయతీ పరిధిలో జలకాల పేట వద్ద మరియు దేవినగర్ బి. సి కాలనీ వద్ద త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉండటమును గుర్తించి బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు యనాపు ఏసు , రూరల్ మండల ఇంఛార్జి , ఓబీసీ మోర్చా పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ లు అక్కడి ప్రజల తో కలిసి రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ను కలసి గత 50 సంవత్సరాల గా జలకాల పేట లో నివాసముంటున్న స్థానిక ప్రజలు చాలాకాలం నుండి త్రాగునీటి సమస్య తో ఇబ్బంది కి గురి అవుతున్నారని , పంచాయతీ వారు పంపించే వారానికి ఒక వాటర్ ట్యాంక్ సరిపోక ప్రజలు త్రాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , దేవినగర్ బి సి కాలనీ వారికి పేపర్ మిల్లు వారు వాటర్ ట్యాంక్ కట్టించినప్పటికి అది చాలా దూరమగుట వలన మరియు సరిపడా నీటిని సరఫరా చేయలేకపోవుట కారణంగా ఈ ప్రాంత వాసులు త్రాగునీటి కి చాలా అవస్థలు పడుతున్నందున రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ గారు పై విషయములను పరిగణనలోకి తీసుకోవాలి.

# భారి అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి21: కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్ధ్ కౌశల్ ఐపీస్ గారి ఉత్తర్వుల మేరకు మరియు నుజివీడు డిఎస్పీ శ్రీ బి శ్రీనివాసులు గారి సూచనల మేరకు హనుమాన్ జంక్షన్ సిఐ గారికి వచ్చిన సమాచారం మేరకు హనుమాన్ జంక్షన్ సిఐ కే సతీష్ గారు మరియు హనుమాన్ జంక్షన్ ఎస్సై పి గౌతమ్ కుమార్ గారు మరియు సిబ్బంది మరియు ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ గారు గుడివాడ రోడ్ నుండి పెరికీడు బైపాస్ మీదుగా వెళుతున్న %ూా16ుజ%9786 లారీని అపి తనిఖీ చెయ్యగా అందులో సుమారు 25 టన్నుల రేషన్ బియ్యం లారీని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి లారీని సీజ్ చెయ్యడమైనది.

# మేకపాటి గౌతంరెడ్డికి నివాళులు అర్పించిన ఎంపీ మార్గాని భరత్



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ మేకపాటి గౌతంరెడ్డి ఆకస్మిక మరణం వైస్సార్సీపీ కి తీరని లోటని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్ అన్నారు. గౌతంరెడ్డితో తనకు ఎంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయని ఒక సోదరుని లా సలహాలు ఇచ్చేవారని అన్నారు సోమవారం ఉదయం ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యానని తెలిపారు. మంచి వ్యక్తిత్వం వున్న సోదరసమానులు గౌతంరెడ్డి మరణం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ భరత్ తన ప్రకటనలో తెలిపారు. రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, వైస్సార్సీపీ వివిధ విభాగాలా కార్పొరేషన్ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ విభాగాల పార్టీ కార్యదర్శులు, నాయకులు, వార్డ్ ఇంచార్జిలు, కార్యకర్తలు స్వర్గీయ గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# జయ జయ సాయి ట్రస్ట్ వారిచే ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ మల్లికార్జునరావుకు ఉత్తమ సేవ పురస్కారం



చిలకలూరిపేట :(ప్రజా పాలన)పట్టణ నికి చెందిన జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన జయ, జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో సోమవారం దిశ పోలీస్ స్టేషన్ లో ఇన్ చార్జి డీఎస్పీగా విధులు నిరవహిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ మల్లికార్జునరావు కి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి ట్రస్ట్ ఆధ్వర్యములో జాతీయ ఉత్తమ సేవ పురస్కారము 2022 ను అందజేశారు.బాలాజి మాట్లాడుతూ కరోనా సమయం లో చేసిన సేవలకు,ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేసినందుకు,ప్రజలకు అందుబాటు లో ఉంటూ ట్రాఫిక్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ చేసిన సేవలకు దిశ స్టేషన్ లో మహిళల సమస్యలను సత్వరమే పరిష్కరించడం వాటిగుర్తింపు గా పురస్కారాన్ని అందజేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల రజని బ్రహ్మేంద్ర కుమార్ లు,ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్ష్యులు రావురి లక్ష్మయ్య, విశ్వబ్రాహ్మణ సంఘ పట్టణ వొర్కింగ్ ప్రెసిడెంట్ ఫణిదపు సుధాకర్, సుతారం సుధ తదితరులు పాల్గొని అభినందనలు తెలియ చేశారు.

# ఘనంగా విఘ్నేశ్వర స్వామి 32 వార్షికోత్సవ వేడుకలు



నరసరావుపేట. ప్రజాపాలన :బినరసరావుపేట పట్టణంలో స్థానిక సత్తెనపల్లి రోడ్ లోని బరంపేటలో గల శ్రీ వరసిద్ధి,బుద్ధి సమేత శ్రీ విఘేశ్వర స్వామి వారి ఆలయ 32 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ డా.చదలవాడ అరవింద బాబుకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో పాల్గొన్న డా.చదలవాడ స్వామి వారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలు జరిగిన తీరును పరిశీలించి ఆలయ కమిటీ సభ్యులును అభినందించారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మన్నన్ షరీఫ్,పాపారావు,గుండాల సురేష్ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 22, ఫిబ్రవరి 2022

## మూడు బంగారాల కథ

ఏడేళ్లు నిండి ఎనిమిదో పుట్టిన రోజు జరుపుకొనే పిల్లలు ఏం చేస్తారు? అమ్మా నాన్నలు తెచ్చిన కేకు కోసి తోటి పిల్లలతో పంచుకుని సంతోషిస్తారు. ఆ వయసులో అంతకు మించిన ఆనందం ఏముంటుంది? కానీ సిరిసిల్లకు చెందిన తెలుగమ్మాయి బ్లెస్సీ అలా చేయలేదు. తన ఎనిమిదో పుట్టిన రోజున అడవిలో ఆకుపచ్చ బంగారాలకు ప్రాణం పోసేందుకు విత్తనాలు వెదజల్లేందుకు వెళ్లి మురిసిపోయి మెరిసిపోయింది. పుట్టిన రోజుకు బ్లెస్సీ చేసిన సన్నాహం ఏంటో తెలుసా? బంకమన్ను తెచ్చి దాంతో విత్తన బంతులు తయారు చేస్తూ కూర్చుంది. రెండేళ్ల క్రితమే ఇలా విత్తన బంతులు తయారు చేయడం మొదలు పెట్టిన బ్లెస్సీ ఇప్పటివరకూ ఏకంగా అరవై అయిదు వేల విత్తన బంతులు తయారు చేసింది. తోటి పిల్లలంతా సరదాగా ఆడుకుంటూ ఉంటే బ్లెస్సీ మాత్రం ఎక్కడికెళ్లినా... చెట్ల కింద విత్తనాలు ఏరుకుంటూ ఉండేది. వాటిని ఇంటికి పట్టుకెళ్లి విత్తన బ్యాంకులో ఉంచేది. ఆ తర్వాత దగ్గర్లోని అడవిలో వాటిని వెదజల్లుతూ వచ్చేది. మొదట్లో స్నేహితులు బ్లెస్సీని చూసి నవ్వుకున్నా, రానురానూ ఆమె మనసులోని ఆకుపచ్చ సంకల్పం గురించి తెలుసుకొని మెచ్చుకోవడం మొదలు పెట్టారు. పర్యావరణవేత్త కావడంతో నాన్నను చూసి ప్రకృతిపైనా, పర్యావరణం పైనా ప్రేమ పెంచుకున్న బ్లెస్సీ ఇప్పుడు కోట్లాది మందికి ఓ ఆకుపచ్చ బాట వేసిన స్ఫూర్తి. తమిళనాడుకు చెందిన తిరువణ్ణామలై పట్టణానికి చెందిన పదో తరగతి చదివే వినీశా ఉమాశంకర్‌ది మరో స్ఫూర్తి గాథ. అమ్మతో కలిసి ఇంట్లో ఉతికిన బట్టలను ఇస్త్రీ చేయించుకునేందుకు సంచార ఇస్త్రీ బండి వద్దకు వెళ్లేది. బట్టలు ఎలా ఇస్త్రీ చేస్తున్నారో గమనించేంది. చింత నిప్పుల్లా భగ భగ మండే బొగ్గులు వేసిన ఇస్త్రీ పెట్టెతో ఇస్త్రీ చేస్తూ ముచ్చెమటలు పోసుకొనే ఆ రజక దంపతులను గమనించింది. వినీశ మనసు కలుక్కుమంది. మెదడులో ఓ ఆలోచన తళుక్కుమంది. బొగ్గుల మంటతో పర్యావరణం పాడవుతుంది. అదే సమయంలో ఇస్త్రీ చేసేవాళు నరకయాతన పడుతున్నారు. ఆ రెంటినీ దృష్టిలో పెట్టుకుంది. సౌర విద్యుత్తుతో పనిచేసే ఓ ఇస్త్రీ పెట్టెను తయారు చేసింది. అప్పటికి వినీశ వయస్సు పట్టుమని పన్నెండేళ్ళే. కానీ, ఆ ఆవిష్కరణ వినీశకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టింది. స్వీడన్‌కు చెందిన చిల్డ్రన్స్ క్లైమేట్ ఫౌండేషన్ వినీశకు అంతర్జాతీయ అవార్డును అందించి భుజం తట్టింది. ఈ విషయం తెలిసిన వెంటనే బ్రిటిష్ ప్రిన్స్ విలియమ్స్ గతేడాది జరిగిన 'కాప్-26' సదస్సులో ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించారు. "మాటలు వద్దు, చేతలు కావాలి. శిలాజ ఇంధనాలు, కాలుష్యంపై ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవద్దు. పాత పద్ధతులు ఆపేద్దాం. వినూత్న సృజనలు, ఆవిష్కరణలపై మీ సమయాన్ని, డబ్బును వెచ్చించండి' అంటూ ఉద్విగ్నభరిత ప్రసంగం చేసింది. ఆ సదస్సులో పదిహేనేళ్ళ బాలిక వినీశ చేసిన ప్రసంగానికి ప్రపంచ ప్రతినిధులంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. స్వీడన్‌కు చెందిన గ్రెటా థన్‌బర్గ్ అందరు పిల్లల్లా ఎదగలేదు. ఎనిమిదేళ్ల వయసులోనే వాతావరణ మార్పులు చేసే చేటు పైనా, పర్యావరణ మార్పుల పైనా, కాలుష్యం పైనా దృష్టి పెట్టింది. కాలుష్యం కారణంగా వాతావరణంలో చోటు చేసుకుంటోన్న భయానక మార్పుల గమనించి బాధపడేది. చదువుకుంటున్నా సరే... ఎప్పుడూ పర్యావరణంపైనే దృష్టి. తల్లితండ్రులకు ఇది నచ్చేది కాదు. చదువు మానేసి పర్యావరణం అంటూ తిరిగితే ఎలా అనుకున్నారు. అలాగని కూతురి ఇష్టాన్ని అడ్డుకోలేదు. దాంతో చదువుతో పాటు పర్యావరణ అంశాలపై ఉద్యమాల స్థాయికి ఎదిగింది. పదిహేనేళ్ళ వయసులో స్వీడన్ పార్లమెంటు భవనం ఎదుట ఒంటరిగా వాతావరణ మార్పులకు నిరసనగా ఆందోళనకు దిగింది. ఆమెకు మద్దతుగా దేశంలోని పలు విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. 'మీ తరం వాళ్లు చేస్తోన్న పాపం మీ తర్వాతి తరాలకు శాపంగా మారుతోంది. మీ వల్ల మేము చాలా నష్టపోతున్నాం. దయచేసి ఇప్పటికైనా విధ్వంసాన్ని ఆపండి' అని గ్రెటా నినదించింది. ఇవాళ పర్యావరణం అంటే ప్రపంచంలో అందరికీ గుర్తొచ్చే చిన్న వయసు ఉద్యమకారిణిగా నిలిచింది. మన కళ్ళెదుట కనిపిస్తున్న ఈ ముగ్గురి కథ మనకు ఏం చెబుతోంది? ఆ సంగతి అతి కీలకం. పిల్లల్ని పెంచేటప్పుడు వాళ్ళకు ఎలాంటి విద్యాబుద్ధులు నేర్పాలి? ఎంతసేపూ వాళ్ళ మార్కుల గురించి, వాళ్ళు చేయబోయే ఉద్యోగాల గురించేనా మన ధ్యాసంతా! మార్కులు, కెరీరే కాదు... వారికి తాము ఉన్న ఈ భూగోళం మీద కూడా ప్రేమ, అవగాహన పెంచాలి. అదే ఇప్పుడు మానవాళికి కీలకం. తల్లితండ్రులు తమ పిల్లల మెదడులో ఆకుపచ్చ విత్తనాలు నాటాల్సిన సమయం ఇదే. ప్రస్తుతం ప్రకృతి ఎదుర్కొంటున్న విపత్తులకూ, వినాశనానికీ అదే పరిష్కారం. నిజానికి బ్లెస్సీ, వినీశ, గ్రెటా- ఈ ముగ్గురికీ పర్యావరణాన్ని ప్రేమించమని ఎవరూ నేర్పలేదు. చుట్టూరా ఉన్నా ప్రకృతిని చూసి తమంతట తాముగా ఆ ఆకుపచ్చబాటలో అడుగులు వేశారు. కాకపోతే ముగ్గురి తల్లిదండ్రులూ ఈ బంగారు తల్లుల హరిత ప్రయత్నాలను అడ్డుకోలేదు. అదే ఇప్పుడు ప్రపంచానికి కావాల్సింది. పర్యావరణం కోసం, ప్రకృతి కోసం పసి ప్రాయంలోనే మనసులు పారేసుకున్న ముగ్గురూ అమ్మాయిలే కావడం విశేషం. ఈ ముగ్గురు బంగారు తల్లుల పసిడి ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి. కోట్లాది మందికి ప్రకృతి పాఠాలు నేర్పాలి.

# మన రాజ్యాంగానికి కొత్త ప్రమాదం




భారత ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేసే ఏ ప్రయత్నమైనా ప్రమాదకరమే. అణచివేతకు గురైన, పీడిత వర్గాల ప్రజలు ఇంతకాలం పొందుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ దీంతో కోల్పోతారు. కులవ్యవస్థ, అంటరానితనం, ఆదిమతత్వం కారణంగానే భారతదేశంలో 1950కి ముందు సార్వత్రిక విద్య అనే భావనే ఉనికిలో లేదు. ప్రస్తుత రాజ్యాంగాన్ని అమలుపరచడం వల్లే పీడిత ప్రజలు అంతవరకు తమకు తెలీని ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకున్నారు. కాబట్టి ఏ రాజకీయ, సైద్ధాంతిక భావజాలం ఉన్న నాయకులైనా సరే... ఈ రాజ్యాంగాన్ని వెనక్కు నెట్టడాన్ని మనం ఎన్నటికీ అనుమతించకూడదు. భారత రాజ్యాంగం నిరవధికంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు రెండు వ్యతిరేక రంగాల్లో పోరాటాన్ని ప్రారంభించారు. ఒకటి: బీజేపీ గద్దె దిగేంత వరకూ వారితో పోరాడుతూ ఉంటానన్నారు. రెండు: ఆరెస్సెస్, బీజేపీ వ్యతిరేకించిన 1950 నాటి రాజ్యాంగం స్థానంలో కొత్త రాజ్యాంగాన్ని ఆయన కోరుకున్నారు. పూర్తిగా విరుద్ధమైన రెండు యుద్ధరంగాలను అయన ఏక కాలంలో ఎందుకు ప్రారంభించినట్లు అనేది అసలు ప్రశ్న. ఆర్ఎస్ఎస్ మూలాలు సనాతన బ్రాహ్మణవాద ఆధ్యాత్మిక వ్యవస్థలో పాతుకుని ఉన్నాయి కాబట్టి దాన్నుంచి భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉండేదనీ, ఇప్పటికీ ఉంటోందనీ మనకు తెలుసు. డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ముసాయిదా రచనా ప్రక్రియను రూపొందించడం ప్రారంభించినప్పటి నుంచి కూడా ఆరెస్సెస్ సిద్ధాంతకర్తలు, దాని సంస్థాపక నాయకులు... రాజ్యాంగ సభ భావనను అంగీకరించేవారు కాదు. భారతీయతపై వారి భావన కానీ, వారు సమ్మతిస్తున్న తరహా రాజ్యాంగం కానీ... వర్ణ కుల వ్యవస్థను బలపరుస్తాయి. భారతీయ కమ్యూనిస్టులు కూడా రాజ్యాంగసభ ఏర్పాటును తోసిపుచ్చి ప్రజాస్వామిక రాజ్యాంగ ముసాయిదాను వ్యతిరేకించడానికి ప్రయత్నించారు. అది ఒక బూర్జువా రాజ్యాంగ రచనకు ప్రయత్నమని వారి భావం. అదృష్టవశాత్తూ వీరు కూడా తమ ప్రయత్నంలో విఫలమయ్యారు. చివరకు 1950 జనవరి 26న ప్రస్తుత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చింది. రాజ్యాంగంలోని కొన్ని సెక్షన్లను మాత్రమే కాకుండా మొత్తం రాజ్యాంగాన్నే సమీక్షించడానికి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వం లోని నాటి బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో ఒక సమీక్షా కమిటీని ఏర్పర్చింది. కేవలం రాజ్యాంగాన్ని సవరించడం కాకుండా మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా దాన్ని మార్చాలన్నదే నాటి ప్రభుత్వ ఉద్దేశం. కానీ ఆ ప్రయత్నాన్ని దేశంలోని పలు వర్గాల ప్రజలు తిరస్కరించారు. దీంతో రాజ్యాంగ సమీక్షా కమిటీ సహజంగానే మరుగున పడిపోయింది.

### తగని వైఖరి

ఒక ప్రాంతీయ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి అయిన కె. చంద్రశేఖర రావు కేంద్ర బడ్జెట్ గురించి ఫిబ్రవరి 1న మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను మాత్రమే కాకుండా ప్రస్తుత రాజ్యాంగాన్ని కూడా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. కొందరు మీడియా వ్యక్తులు దీన్ని పెద్దగా పట్టించుకోనప్పుడు, ఈ అంశంపై తాను చాలా సీరియస్‌గా ఉన్నట్లు నొక్కి చెప్పారు. 'మొత్తం రాజ్యాంగాన్ని మార్చడంపై చర్చిద్దాం. మనకు ఇప్పుడు కొత్త రాజ్యాంగం కావాలి' అన్నారు. ఒక చిన్న ప్రాంతీయ పార్టీ నేతకు దేశానికి కొత్త రాజ్యాంగం కావాలి అనే ప్లాన్ ఉంటే దాన్ని ఎవరైనా పట్టించుకోవలసిన అవసరం లేదు. కానీ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి దీని గురించి మాట్లాడటమే కలవరపెడుతోంది. వాస్తవానికి కేసీఆర్‌లో అనేక రకాలుగా హిందుత్వ ఆలోచనా విధానం గూడుకట్టుకుని ఉంది. స్వతహాగా ఆయన మతావేశపరుడు. యాగాలు, యజ్ఞాలు, క్రతువులు, ఆలయాలపై మెండుగా ఖర్చు పెడతారు. వైష్ణవ పీఠాధిపతి చిన జీయర్‌ని సకల వేళల్లో అనుసరిస్తారు. యాదగిరి ఆలయ పునరుద్ధరణకు రూ. 130 కోట్లు ఖర్చు పెట్టారు. పూర్తిగా మతపరమైన విశ్వాసాలతో కూడిన వ్యక్తిత్వం కాబట్టే ఇలా రాజ్యాంగ వ్యతిరేక ప్రకటనలకు కేసీఆర్ పాల్పడుతున్నారు. బీజేపీపై కేసీఆర్ చేస్తున్న పెనుదాడి తెలంగాణ మనోభావాలను తిరిగి ప్రేరేపిస్తుంది కాబట్టి ఇది ఆయనకు లబ్ధి చేకూర్చవచ్చు. కానీ ఆయన ప్రదర్శిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక వైఖరి అటు తెలంగాణ ప్రజలకు గానీ, ఇటు తన సొంత ప్రయోజనానికి గానీ ఏమాత్రం సమ్మతమైనది కాదు. ఎందుకంటే రాజ్యాంగం పట్ల వ్యతిరేకత అనేది నేరుగా ఆరెస్సెస్, బీజేపీతో ముడిపడి ఉన్న విషయం. ఇలాంటి పాలకులను, వ్యక్తులను సంస్కరించడమే భారత రాజ్యాంగ విధి. ఒక వ్యక్తిగా ఇలాంటి అభిప్రాయాలు కలిగి ఉండే హక్కు కేసీఆర్‌కు లేదని చెప్పలేం. కానీ రాజ్యాంగం ముందు ప్రమాణం చేసి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి అదే రాజ్యాంగాన్ని మార్చడానికి ఉద్యమాన్ని ప్రారంభించకూడదు. భారత స్వాతంత్ర్యం కోసం మన దేశ నిర్మాతలు సంవత్సరాల కొద్దీ జైళ్లలో గడిపారు. వారు రాజ్యాంగ ముసాయిదాను రచించిన రాజ్యంగ సభలో భాగమయ్యారు. దేశం చారిత్రకంగా ఎదుర్కొన్న ప్రతి కీలక సమస్యపై సుదీర్ఘ చర్చ జరిపిన తర్వాతే వీరు రాజ్యాంగ ముసాయిదాను రచించారు. ఇన్నేళ్ల తర్వాత ప్రతి ముఖ్యమంత్రీ లేక మంత్రీ, దేశానికి సర్వశక్తులూ కల్పించిన భారత రాజ్యాంగాన్నే రద్దు చేయాలని మాట్లాడితే దేశం కల్లోలంలో కూరుకుపోక తప్పదు. రేపు ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యులు కూడా ప్రజాస్వామిక వ్యవస్థను సంస్థాగతం చేసిన రాజ్యాంగాన్ని త్యజించడం లేదా రద్దు చేయడం గురించి మాట్లాడటం మొదలెడితే, భారతదేశం ధ్వంసమై పోతుంది. ప్రస్తుత పాలకులను నాటి స్వాతంత్ర్య వీరులు, వారి త్యాగాలతో ఏమాత్రం సరిపోల్చలేమనే చెప్పాలి.

### గణరాజ్య వ్యవస్థ ఆచరణీయమేనా?

మరో సందర్భంలో ఆరెస్సెస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్, ప్రాచీన గణరాజ్య వ్యవస్థలో ఉత్తమమైన ప్రజాస్వామ్యం ఉండేదని సూచించారు. ఇది జాతీయవాద ప్రచారంలో బాగా వ్యాప్తిలో ఉన్న కొత్త భ్రమ మాత్రమే. పైగా మనది వలసవాద రాజ్యాంగ నమూనా అంటూ చాలాసార్లు పరోక్షంగా వ్యాఖ్యానాలు చేశారు. ప్రాచీన గణ రాజ్యాలు చిన్న చిన్న గిరిజన విభాగాలు. స్థానిక విభాగాల స్థాయిలో గిరిజన సమానత్వ పంపిణీ పద్ధతిలో నడిచేవి. దీనికి చక్కటి ఉదాహరణ వజ్జియన్ గిరిజన గణరాజ్య ప్రజాస్వామ్యం. బుద్ధుడి జీవిత కాలంలోనే ఇది ఉనికిలో ఉండేది. మగధ రాజ్య ఆక్రమణ నుంచి బుద్ధుడు దీన్ని కాపాడాడు. ఇలాంటి గణరాజ్య ప్రజాస్వామ్యాన్ని ఆధునిక భారత రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యాన్ని ఏ రకంగానూ పోల్చి చూడలేం (నా పుస్తకం 'గాడ్ యాజ్ పొలిటికల్ ఫిలాసఫర్ – బుద్ధాస్ ఛాలెంజ్ టు బ్రాహ్మిణిజం'లో నేను గతంలోనే దీన్ని చర్చించాను). మన రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని ప్రయోగమని చెప్పాలి. పైగా జనాభా అధికంగా ఉన్న ప్రపంచంలోని ఏ దేశంలో కూడా ఇంతటి బృహత్తర రాజ్యాంగం ఉనికిలో లేదు. ఇటువంటి ప్రజాస్వామ్యాన్ని రద్దు చేయడానికి చేసే ఏ ప్రయత్నమైనా ప్రమాదకరమే. అణచివేతకు గురైన, పీడిత వర్గాల ప్రజలు ఇంత కాలం పొందుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ దీంతో కోల్పోతారు. కుల వ్యవస్థ, అంటరానితనం, ఆదిమతత్వం కారణంగానే భారత దేశంలో 1950కి ముందు సార్వత్రిక విద్య అనే భావనే ఉనికిలో లేదు. ప్రస్తుత రాజ్యాంగాన్ని అమలుపరచడం వల్లే పీడిత ప్రజలు అంతవరకు తమకు తెలీని ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగ ముసాయిదా పూర్తి కావడం, దాన్ని మన దేశ నిర్మాతలు ఆమోదించినందుకు మనం ఎంతో అదృష్టవంతులం. కేసీఆర్ వంటి అధికార తృష్ణ కలిగిన నేతలు, హిందుత్వ భావజాలం ప్రభావంతో వ్యవహరిస్తున్నవారు లేక మరే ఇతర సైద్ధాంతిక దృక్పథం కలిగినవారైనా సరే ఈ రాజ్యాంగాన్ని వెనక్కు నెట్టడాన్ని మనం ఎన్నటికీ అనుమతించకూడదు. ఒక దశలో నేను కూడా రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య రద్దు కోసం పనిచేస్తున్న వామపక్ష భావజాల శక్తుల్లో భాగంగా ఉండేవాడిని. అయితే చాలా త్వరగానే నేను వాస్తవం గుర్తించి, 'నేను హిందువు నెట్లయిత' పుస్తకాన్ని రచించిన 1980లలోనే, అలాంటి వామపక్ష శక్తులనుంచి బయటపడ్డాను. అందుకు నేను చాలా అదృష్టవంతుడిని. ఆ విధంగా రాజకీయ స్వీయ విధ్వంసక సైద్ధాంతిక క్రమం నుంచి నేను బయటపడ్డాను. అమెరికన్ రాజ్యాంగం వందల సంవత్సరాలుగా పనిచేస్తున్న విధంగా భారత రాజ్యాంగం కూడా నిరవధికంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. భారత రాజ్యాంగంపై కేసీఆర్ అభిప్రాయాలను తెలంగాణ ప్రజలు మొత్తంగా తిరస్కరించినందుకూ, ప్రతిపక్ష పార్టీలు, సామాజిక సంస్థలు అలాంటి ఆలోచననే ఖండించినందుకూ నేనెంతో సంతోషపడుతున్నాను.

# పోరాటాల పురిటిగడ్డ ఇది!

వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఉరికంబం ఎక్కి నేటికి 175 ఏళ్లు. 19వ శతాబ్దం ప్రారంభంలో అంకురించిన చిత్తూరు పాలెగాళ్ళ పోరాటం దగ్గర నుంచి 1847 ఫిబ్రవరి 22న పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని బ్రిటిష్‌వాళ్లు ఉరితీయడం వరకు... రాయలసీమ పోరాటాలతో ఎరుపెక్కింది. ఈ పోరాటాలలో ఉరికంబం ఎక్కిన అమరవీరులు రాయలసీమ పాలెగాళ్ళు. బ్రిటిష్ మహావృక్షాన్ని మొక్క దశలోనే తుంచేయాలని పోరాటాలు చేసిన తొలి స్వతంత్ర పోరాట యోధులు వీరు. క్రీ.శ. 1801 నుంచి 1805 వరకు చిత్తూరు జిల్లా పాలెగాళ్ళు బ్రిటిష్ వారికి మధ్య జరిగిన పోరాటంలో... యాదరాకొండ పాలెగాడు ముద్దు రామప్ప నాయుణ్ణి పట్టుకుని కల్లయ్య బండ అడవుల్లో ఉరితీశారు. మిగిలిన పాల్యాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆనాటి బ్రిటిష్ సైనిక చట్టం ప్రకారం చిత్తూరు పాలెగాళ్లను కొందరిని ద్వీపాంతరం పంపారు. మరికొందరిని ఉరితీశారు. క్రీ.శ. 1600- 1800 వరకు రాయలసీమలో బలమైన రాజుల పాలన లేదు. రాయలసీమను రక్షించినది పాలెగాళ్లే. సీమలో దండయాత్రలు జరిగినప్పుడు గండికోట, సిద్ధవటం కోట, పరాయి రాజుల వశమైనప్పటికీ... బురుజులు మాత్రం పాలెగాళ్ళ ఆధీనంలోనే ఉండేవి. విజయనగరం రాజుల కాలంలోనే (క్రీ.శ. 1336 -1680) పాలెగాళ్ల వ్యవస్థ ఏర్పడింది. రాయలసీమలో పాలెగాళ్లు విజయనగర రాజులకు పన్నులు వసూలు చేయడంలోనూ, అంతర్గత రక్షణ కల్పించడంలోనూ, అవసరమైన సైన్యాన్ని సమీకరించడంలోనూ సహాయపడేవారు. క్రీ.శ. 1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో సుల్తానుల చేతుల్లో పరాజయం పొందిన విజయనగరం రాజులు తమ రాజధానిని హంపీ నుంచి ప్రస్తుత అనంతపురం జిల్లాలోని పెనుగొండకు క్రీ.శ. 1591లో మార్చారు. అప్పటి నుంచి 1800 సంవత్సరంలో బ్రిటిష్‌వారికి రాయలసీమ ప్రాంతం ధారాదత్తం అయ్యేదాకా ఇక్కడ ముప్ఫై యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాలన్నిటిలో సీమ ప్రజలకు ధన, మాన, ప్రాణ, నష్టం జరగకుండా చూసింది పాలెగాళ్లే. క్రీ.శ. 1800 నాటికి రాయలసీమలో 80 మంది పాలెగాళ్ళు ఉండేవారు. వీరి కింద 30,000 మంది సైనికులు ఉండేవారు. రాయలసీమ ప్రాంతం బ్రిటిష్ వాళ్లకిందికి వచ్చిన తర్వాత పాలెగాళ్లు నామమాత్రులయ్యారు. బ్రిటిష్ వారి దోపిడీ పతాకస్థాయికి చేరుతుండటంతో పాలెగాడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి



ఐదు వేలమంది సాయుధులతో, ఇతర పాలెగాళ్లు, జమీందారుల సహకారంతో వాళ్లపై 1846లో తిరుగుబాటును ప్రారంభించాడు. అనేక సంఘర్షణల అనంతరం 1846 అక్టోబర్ 6న నరసింహారెడ్డిని బ్రిటిష్‌వాళ్లు పట్టుకున్నారు. 200 మంది అనుచరులతో రెడ్డి ఎర్రమల కొండలను వదిలి పెరసోమలలోనికి పోయినట్లు అనుమానించి పెరసోమల గ్రామం వద్ద బ్రిటిష్‌వాళ్లు ఆయన్ని చుట్టుముట్టి పట్టుకున్నారు. ఉయ్యాలవాడను చివరకు 1847 ఫిబ్రవరి 22న ఉరితీశారు. దీనిని కలెక్టర్ కాన్‌క్రేన్ పర్యవేక్షించాడు. మృతదేహం తలను నరికించి... ఆ తలను కోయిలకుంట్ల బురుజుకు వేలాడదీయించాడు. అలా 1847 నుంచి 1877 వరకు కోయిలకుంట్ల బురుజుకు ఆయన తల వేలాడుతూనే ఉంది.

## ప్రతి ఒక్కరూ మాతృభాషను కాపాడుకోవాలి



మొగల్తూరు, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సోమవారం మొగల్తూరు మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని నౌడూరివారిగరువు ప్రాథమిక పాఠశాలలో మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి సూర్యరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నరసాపురం నియోజకవర్గ అధ్యక్షులు తాడివాడ రమేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ. అమ్మ భాషను మరవొద్దని మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాషని అన్నారు. తల్లి ఒడే బిడ్డకు తొలి బడిఅని తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మాఅని బిడ్డ ఎలా పిలుస్తాడో మాతృభాష కూడా అంతేనని మాతృభాష సహజంగా అబ్బుతుందని అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని అన్నారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోక తప్పదని కానీ వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలని మాతృభాషను రక్షించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నియోజవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి పాలా శివప్రసాద్, అధికార ప్రతినిధి చింతపల్లి బాలకృష్ణ, పాఠశాల కమిటీ చైర్మన్ చింతపల్లి బాల సత్యశ్రీను, చింతపల్లి వరప్రసాద్ ,గూడూరు నాని తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వం అంటూ వైకాపా... రైతులను మోసం చేస్తుంది

## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజా పాలన) రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం తన నివాస గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముందుగా గుండెపోటుతో మృతి చెందిన మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కి సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగించడం రైతు మెడకు ఉరితాళ్లు వేయడమేనన్ని ఎద్దేవా చేశారు.. వైసీపీ ప్రభుత్వం అప్పు కోసమే వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు భిగిస్తుందని పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి విమర్శిస్తున్నార న్నారని ఆరోపించారు. తీవ్రంగా నష్టపోయిన పత్తి, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారూ. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపోయిన పంటల వివరాలు లెక్కించి కరువు మండలాలను ప్రకటించాలని ప్రభుత్వని ప్రత్తిపాటి కోరారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. నమ్మిన అన్ని మార్గాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి దారుణంగా మోసం చేశారని అన్నారు. ఇంతవరకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయలేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి ధర చెల్లించడం లేదని అన్నారు. వేసవి రాకముందే విద్యుత్ కోతలు విధిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి అవినీతి దురాలోచన వలనే విద్యుత్ కోతలు ఏర్పడ్డాయి అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో ఎరువుల కొరతతో పాటు దారుణంగా ధరలు పెంచారని విమర్శించారు. నమ్మి ఓట్లేసిన ఉద్యోగ ఉపాధ్యాయులను రోడ్లు ఎక్కేలా చేశారని తెలిపారు.

**వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలి: మాజీ మంత్రి ప్రత్తిపాటి**

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేస్తున్న వీఆర్ఏలకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సంఘీభావం ప్రకటించారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. వైకాపా అధికారంలోకి రాగానే వీఆర్ఏల సమస్యలను పరిష్కారం చేస్తామని, వారి చేత ఓట్లు వేయించుకొని వారి సమస్యలు పరిష్కరం చేయక పోవడంతో రోడ్డెక్కి దీక్షలు చేసే దుస్థితి వచ్చిందని అన్నారు.రూ 21 వేల వేతనం ప్రభుత్వం ఇవ్వాలని పేర్కొన్నారు. వారి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, వారి యొక్క జీవన స్థితిని మెరుగు పరచుకోవడం కోసమే న్యాయమైన డిమాండ్లను అడుగుతున్నారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. టిడిపి వీఆర్ఏలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వీరితోపాటు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఎమ్మెల్యే జగన్ మోహన్



నందిగామ ఫిబ్రవరి 21 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణానికి చింతిస్తూ ,ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు పార్టీ నాయకులు, కార్యక ర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గౌ తమ్ రెడ్డి మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని , ఎప్పుడు కలిసిన ఆప్యాయంగా పలకరించే వ్యక్తి, మృదుస్వభావి గౌతమ్ కోల్పోవడం బాధాకరమని ,ఆయ న మరణం పార్టీకి -ప్రజలకు తీరని లోటు అని అన్నా రు ,మేకపాటి కుటుంబం మొదటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉండి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో ముందుకు నడిచారని తెలిపా రు.అదేవిధంగా గౌతమ్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి గా మం చి పేరు తెచ్చుకున్నారని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పారి శ్రామిక పెట్టుబడులు తీసుకురావడంతో పాటు , పరిశ్ర మల ఏర్పాటుకు కృషి చేసి పారిశ్రామిక అభివృద్ధి జ రిగే క్రమంలో ఆయన మరణించడం తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎం పీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లు , మండల పార్టీ కన్వీనర్లు , స్థానిక ప్రజా ప్రతినిధులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ మంచి స్నేహితుడును కోల్పోయాం: ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు గౌతమ్ రెడ్డి మరణం పార్టీకి.ప్రజలకు తీరని లోటన్నా రు.ఎప్పుడు కలిసినా ఆప్యాయంగా పల కరించే మం చిమనిషి గౌతంరెడ్డి అన్న మరణించారనే వార్త హృద యాన్ని కలచివేసిందన్నారు.మేకపాటి కు టుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తు న్నానని తెలిపారు.

## ముద్రగడను మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యుడు జీ.వీ.ఎల్ నరసింహారావు



కిర్లంపూడి : ప్రజా పాలన ప్రతినిధిఫిబ్రవరి 22 : కిర్లంపూడి గ్రామంలో రాష్ట్ర కాపు ఉద్యమనేత ముద్రగడ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు.సుమారు రెండు గంటల సేపు ముద్రగడ సమక్షంలో కాపు జేఏసీ తో సమావేశమైన జీ.వీ.ఎల్ మూడు దశాబ్దాల కాపు ఉద్యమం గురించి ముద్రగడ ను,కాపు జేఏసీ నాయకులను వివరాలు సేకరించిన జీవీఎల్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.బ్రిటిష్ కాలం నుండి ఉన్నటువంటి కాపు రిజర్వేషన్ ప్రస్తుత తరుణంలో లేకపోవడం చాలా బాధాకరం అని చాలా అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.కాపుల రిజర్వేషన్ అంశం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని దేనని ఆయన అన్నారు.కాపుల రిజర్వేషన్ అంశంగత టిడిపి హయాంలో అసెంబ్లీలో బిల్లు చేసి పార్లమెంటుకు పంపడం జరిగింది. ఇది పూర్తిగా రాష్ట్రప్రభుత్వం పరిధిలోనే ఉందన్నారు.కాపు సామాజిక వర్గం ఏ కులానికి అన్యాయం జరగాలని కాని, పోటీ పడాలని గాని కోరుకోవడం లేదన్నారు. కేవలం తమ సామాజిక వర్గానికి న్యాయం చేకూరాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లకు అదనంగా తమకు రిజర్వేషన్లు కల్పించాలని మాత్రమే కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.గతంలో కాంగ్రెస్ హయాంలోరాజశేఖర్ రెడ్డి తమ మేనిఫెస్టోలో రెండు దఫాలు కాపులకు రిజర్వేషన్ అంశాన్ని చేర్చడం జరిగిందని గుర్తు చేశారు.ప్రస్తుత వైయస్సార్ ప్రభుత్వం కాపుల న్యాయపరమైన డిమాండ్ పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టిసారించి, కాపులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.

# రాజమండ్రి నగర పాలక సంస్థ ఎన్నికల ద్వారా రాజకీయ వ్యాపారాన్ని తరిమివేద్దాం



రాజమండ్రి : ప్రజాపాలన ప్రతినిధి: నగర పాలక సంస్థ ఎన్నికల్లో పోటి చేయాలనుకునే అభ్యుదయ వాదులను రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)పార్టి స్వాగతిస్తుందని ఆర్పిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. రెండు భలమైన వ్యాపార రాజకీయ పార్టీలు త్వరలో జరగబోయే రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ద్వారా రాజమండ్రి అభివృద్ధి ని, వనరులను దోచుకోవడానికి ఇప్పటి నుండే బారి ప్రణాళికలు రచించు కుంటున్నారని,సేవా బావాలు, అంకిత బావాలు గల నేతలు రాజమండ్రి కి లేకపోవటం కారణంగా రాజమండ్రి అభివృద్ధి నా నాటికి కుంటుపడుతుందని, ముసుగు పార్టీల కారణంగా రాజమండ్రి ఎంతగానో నష్ట పోతుందని, పరాయి నివాశితులకు రాజమండ్రి ప్రజలు ఒక హోదా, చిరునామా, కీర్తి కల్పిస్తున్నారని, అయినా పరాయి బుద్ధితో రాజమండ్రి అభివృద్ధి పై విషం కక్కుతూనే వుంటున్నారని, రాజమండ్రి ప్రజలు కల్పించిన ఒక ప్రతిష్టకు కృతజ్ఞతా బావం లేకుండా రాజమండ్రికి ఏ విధమైన అభివృద్ధి మార్గాలు చూపకపోవటం రాజమండ్రి ప్రజలు దురదృష్టంగా భావిస్తున్నారని,ఇసుక సరిహద్దులుకు , అక్రమ సంపాదన మార్గాలను పంచుకోవటంలో ఏ విధమైన బేషజాలు చూపించుకోకుండా వాటాలు పంచుకుంటున్నారని, అభ్యుదయ వాదులు, సామాజిక స్పృహ గల మేధావులు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టి నుండి పోటి చేయటానికి దరఖాస్తు చేసుకోవాలని, ఒక సుదీర్ఘ లక్ష్య సాధనతో 23 ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తు వెన్ను చూపని విధంగా ప్రజా ఉద్యమాలను ముందుకు నడిపిస్తున్న ఆర్పిసి పార్టీ కి రాజమండ్రి ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టాలని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ రాజమండ్రి ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ కాసా రాజు,దుడ్డె త్రినాద్,లంక దుర్గాప్రసాద్,సిమ్మా దుర్గారావు, దుడ్డె సురేష్, వర్ధనపు శరత్ కుమార్, వల్లి శ్రీనివాసరావు, వాడపల్లి జ్యోతిష్, కాసా కేదారి,మాసా అప్పాయమ్మ, మార్త ప్రభాకర్, పిల్లాడి ఆంజనేయులు, పి. ప్రసాద్, జాల రమణ కుమార్, కొల్లి సిమ్మన్న, ముదపాక రామకృష్ణ తదితరులు పాల్గొని యున్నారు.

## మారుమ్రోగిన "మా తెలుగు తల్లికి మల్లెపూదండ"గీతం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:తెలుగు సారస్వత పరిషత్, అఖిల భారత విద్యార్థి పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక వై జంక్షన్ వద్ద గల ఆనందా గార్డెన్స్ లోని ఎస్.కె.వి.టి డిగ్రీ కాలేజీ లో మా తెలుగు తల్లికి మల్లెపూదండ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అకాల మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని హితకారిణి సమాజం చైర్మన్ కాశీ ముని కుమారి, అసిస్టెంట్ కమిషనర్ కళాశాల కరెస్పాండెంట్ వి.వి పళ్లంరాజు, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ డి. సరితా రాణి, దృశ్య నాట్య ఆకాడమీ డైరెక్టర్ సత్యవేణి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లె భాస్కర్, తెలుగు సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా. పి.వి.బి సంజీవరావు, అఖిల భారత విద్యార్థి పరిషత్ సాయి సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వేలాది విద్యార్థిని విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపన చేయగా ఎస్.కె.వి.టి కళాశాల ప్రాంగణమంతా మార్మోగింది. ఎస్.కె.ఆర్ డి.ఈ.డి మహిళా కళాశాల విద్యార్థినులు అతిథులకు వరి కంకెలతో ఆహ్వానం పలకగా ఈ కార్యక్రమంలో ఆర్.కె స్టడీ సెంటర్ చైర్మన్ లత, రిటైర్డ్ పప్రిన్సిపాల్ డాక్టర్ పి. హేమలత, బర్ల ఫౌండేషన్ చైర్మన్ బర్ల సీతారత్నం, లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ సౌందర్య,ఎస్.కె.వి.టి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రాజబాబు, ఎస్.కె.ఆర్ ఎం.బి.ఏ కళాశాల ప్రిన్సిపాల్ వి. విద్యా ప్రతిమ, ఎస్.కె.ఆర్ డి.ఈ.డి మహిళా కళాశా ల ప్రిన్సిపాల్జి.లక్ష్మీ ప్రసన్న,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. నాయుడు వందన సమర్పణ చేశారు.

## పుస్తక పఠనంనంతోనే విజ్ఞాన సముపార్జన



సత్తెనపల్లి :ప్రజాపాలన :ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, పుస్తకాల ద్వారానే విజ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. దేవానంద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ జైల్ నందు పుస్తక పంపిణీ ( బిడిసి ) కేంద్రాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైల్లో పుస్తక పంపిణీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని,దీని ద్వారా దిన పత్రికలు, పుస్తకాలు ఖైదీలకు అందుబాటులో ఉంటాయన్నారు. కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు అంబటి రాంబాబు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.సబ్ జైల్ లో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పీర్ అహ్మద్, సిబ్బంది బ్రహ్మయ్య, స్థానిక గ్రంథాలయ అధికారి కె. వాణి, సబ్ జైల్ సూపరింటెంట్ జి. శ్రీనివాసరావు, బి డి సి నిర్వాహకులు భరత్, సిబ్బంది తదితరులు.

## మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం దురదృష్టకరం

**శాసనసభ్యులు అంబటి రాంబాబు**

సత్తెనపల్లి: ప్రజాపాలన :యువకుడు విద్యావంతుడు, రాష్ట్ర ఐటి మరియు భారీ పరిశ్రమల శాఖామాత్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి గారు ఆకస్మికంగా మృతి చెందటం దురదృష్టకరమని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి రావడం, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలని తాపత్రయ పడుతున్న వ్యక్తి ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. పార్టీ ప్రారంభం నుండి జగన్మోహన రెడ్డికి అండగా ఉన్న కుటుంబమన్నారు. గౌతమ్ రెడ్డి తండ్రి రాజమోహన్ రెడ్డి , బాబాయ్ చంద్రశేఖర్ రెడ్డి లు పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు. చిన్న వయసులోనే గౌతమ్ రెడ్డి మృతి చెందటం రాష్ట్రానికి పార్టీకి తీరని లోటని, ఆయన లేని లోటును ఎవరూ తీర్చలేనిదన్నారు. పార్టీ శ్రేణులు తీవ్ర నిరుత్సాహానికి గురి అవుతున్న సందర్భమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## గౌతమ్ రెడ్డి మరణం రాష్ట్రానికి తీరని లోటు: పరిశ్ర మల డైరెక్టర్ పరిటాల దివ్య



కంచికచర్ల ఫిబ్రవరి 21(ప్రజాపాలనప్రతినిధి):గౌతమ్ రెడ్డి హఠాత్ మరణం రాష్ట్రానికి తీరని లోటుని రాష్ట్ర పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల దివ్య పేర్కొన్నారు. రాష్ట్ర పరిశ్రమల మరియు ఐటీ శాఖ మంత్రి వర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో సోమవారం తెల్లవారుజామున చాతి నొ ప్పితో మృతి మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని మృదుస్వభావి రాష్ట్రం కోల్పోయిందని ఆమె అన్నారు. గౌతమ్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి గా మం చి పేరు తెచ్చుకున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పారి శ్రామిక పెట్టుబడులు తీసుకురావడం తో పాటు పరిశ్ర మల ఏర్పాటుకు కృషి చేసి పారిశ్రామిక అభివృద్ధి జరి గే క్రమంలో ఆయన మరణించడం రాష్ట్రానికి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సా నుభూతి తెలిపారు.

## మేకపాటి గౌతమ్ రెడ్డి మృతి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



రాజానగరం : ప్రజా పాలన ప్రతినిధి, ఫిబ్రవరి 22:మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాత్తు మరణం పట్ల రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరంభం నుంచే మేకపాటి కుటుంబం వైఎస్ జగన్ తోనే ఉంటూ 2014, 2019లో రెండు సార్లు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి విజయం సాధించి,ప్రస్తుతం ఇండస్ట్రీస్,కామర్స్, ఐటీ అండ్ స్కిల్ డెవలప్మెంట్ మంత్రిగా పనిచేస్తున్న ఆయన మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఎంతో సన్నిహితుడైన గౌతమ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక,నైపుణ్య అభివృద్ధికి ఎనలేని కృషి చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి విశేషంగా పెట్టుబడులు,తీసుకు రావడానికి విశేషమైన కృషి చేశారన్నారు.ఇటీవలే ఆయన దుబాయ్ ఎక్స్పోలో పాల్గొని ఏపీ ప్రభుత్వానికి సంబంధించిన స్టాల్ను ప్రారంభించి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఇండస్ట్రీ అవకాశాల గురించి వివరించి ఇటీవలే ఆయన ఇండియాకు తిరిగి రావడం జరిగిందన్నారు. మేకపాటి రాజమోహన్ రెడ్డి వారసుడిగా రాజకీయాల్లో అరంగ్రేటం చేసి నెల్లూరు జిల్లాలో మంచి పట్టున్న నాయకుడిగా మేకపాటి గౌతమ్ రెడ్డి ఎదగారాని ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరన్నారు.మేకపాటి గౌతమ్ రెడ్డి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

## కోరిన కోరికలు తీర్చే దేవుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి: మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మనంద రెడ్డి



కారంపూడి.. ఫిబ్రవరి21.. ప్రజాపాలన: ప్రతినిధి :మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తిరునాళ్ళ లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణమహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సంధర్భంగా బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులు అంతా కలిసి మెలిసి ఐక్యంగా ఇలా తిరునాళ్ళ జరుపుకోవడం సంతోషం గా ఉంది అన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ పాడి పంటలు తో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బ్రహ్మా రెడ్డి కి మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఓప్పిచర్ల కాలువ వద్దనుంచి గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మా రెడ్డి వెంట కుర్రి శివారెడ్డి,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య,మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్,మాజీ మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రాము, ఓప్పిచర్ల గ్రామ టీడీపీ అధ్యక్షులు ఆముధాలపల్లి కృష్ణ,పంగులూరు హనుమయ్య, చిరుమామిల్ల సాంబయ్య,బండారు శివ,పంగులూరు లక్ష్మయ్య,బండారు శంకర్, బోల్నేడి హరికృష్ణ, కిలారు పవన్,మాదాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుకార్డుల ఉద్యమంలో పాల్గొన్న పాత్తూరి



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : నర్సాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 50 వేల పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా సోమవారం నర్సాపురం మండలం లిఖితపూడి గ్రామంలో నిర్వహించిన పోస్టుకార్డుల ఉద్యమం కార్యక్రమంలో పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెదేపా మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు రాయుడు శ్రీరాములు, కొప్పాడ రవీంద్రనాథ్, పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంధి నరసింహారావు, లికితపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగుమువ్వల రాంప్రసాద్, వీరవల్లి సత్యనారాయణ, పితాని కొండ, యాదంరెడ్డి వెంకటేశ్వరరావు, మానేపల్లి శ్రీనివాసరావు, తంగెళ్ల కృష్ణ, తంగెళ్ల సత్యనారాయణ, వీరవల్లి సూరిబాబు, చుట్టుగుల్ల ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీ'స్ విద్యార్థికి రజత పతకం



విజయనగరం,ప్రజాపాలన ఫిబ్రవరి21: క్రీడా శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో స్థానిక సెయింట్ మేరీ'స్ విద్యార్థి వి.దేవన్ మణికంఠ రజత పతకం సాధించాడు.స్థానిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న దేవన్ మణికంఠ కు చిన్నప్పటినుండి స్విమ్మింగ్ పై ఉన్న ఆసక్తి తో శిక్షకుడు పి.అప్పలనాయుడు వద్ద స్విమ్మింగ్ లో శిక్షణ తీసుకోవటం జరిగింది. విద్యార్థి పతకం సాధించటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సహా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యా ప్రమాణాలను పెంచుకోవాలి



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతిని ధి) : ప్రభుత్వ పాఠశా లలలో చదువుతున్న విద్యార్థులు విద్యా ప్రమా ణాల్ని పెంపొం దించుకోవాలని మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లి మునిసిపల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలసి ముచ్చడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని అన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేశారు. ప్రతి రోజూ అన్నం, కూరలు, గుడ్లు ఎలా ఇస్తున్నాని విద్యార్థులను ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులను చైర్ పర్సన్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్.పాలూరి నరసింహారావు (బాబ్జి), కావలి నాని, వై.అంజిబాబు పాల్గొన్నారు.

## మాతృభాష దినోత్సవ వేడుకలు



గుడివాడ: రైతు బజార్ వద్ద గల గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మాతృభాష దినోత్సవ వేడుకలను తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త, తెలుగు ఉపాధ్యాయుడు %=మా% నరసింహారావును తెలుగు భాషా వికాస సమితి నాయకులు ఘనంగా సత్కరించారు. ప్రపంచంలోని ప్రాచీన భాషల పరిరక్షణకు యునెస్కో 1999లో మాతృభాషా దినోత్సవాన్ని ప్రవేశపెట్టిందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ పెద్దిరాజులు అన్నారు. మాతృభాష ఉంటేనే మన సంస్కృతి సాంప్రదాయాలు ముందుకు వెళతాయని, మాతృ భాష యొక్క విశిష్టత ఎన్నటికీ మరువరాదని ఆయన అన్నారు.

## పార్స్ అనుబంధ ఎంప్లాయిస్ విభాగానికి సెక్రెటరీగా కూకట్లపల్లి ప్రసాద్ నియామకం



గుంటూరు ఫిబ్రవరి21 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) అనుబంధ ఎంప్లాయిన్ విభాగానికి సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన పార్స్ అనుబంధ ఎంప్లాయిస్ విభాగానికి సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసాద్ , రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూకట్లపల్లి ప్రసాద్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మేకపాటి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ దేవిరెడ్డి శ్రీనాథ్

విజయవాడ : రాష్ట్ర మంత్రి శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ దేవిరెడ్డి శ్రీనాథ్.ఈ సంధర్భంగా మాట్లాడుతూ మృదు స్వభావి, సౌమ్యుడు, విద్యావంతుడు, వివాదరహితుడైన గౌతమ్ రెడ్డి గారి లాంటి సమర్థవంతమైన నాయకుడిని కోల్పోవటం రాష్ట్రానికి, ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు తీరని లోటు .చిన్న వయసులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టి, ఏపీకి పరిశ్రమలను తీసుకురావడంలో గౌతం రెడ్డి పాత్ర మరువలేనిది. మంచి వ్యక్తిత్వం కలిగిన గౌతమ్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ దేవిరెడ్డి శ్రీనాథ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వీఆర్ఏలకు జనసేన సంఘీభావం



పెడన,ప్రజాపాలన ప్రతినిధి : బ్రిటిష్ కాలం నుండి సేవలందిస్తున్న గ్రామ నౌకర్లు కాలక్రమేణా గ్రామ సహాయకుల పని చేస్తున్నారు. వి ఆర్ ఎ ఉద్యోగ శైలి మిగతా ఉద్యోగుల కన్నా భిన్నంగా ఉంటుంది.పని ఎక్కువ, జీతం తక్కువ. గ్రామంలో జరిగే ఎ కార్యక్రమానికి అయినా నా ముందు ఉండేది వి ఆర్ ఎ నె. ఎమ్మార్వో నుండి రాష్ట్రపతి వరకు ఎ అధికారి వచ్చిన సాదర స్వాగతం పలికేది కూడా వి ఆర్ ఎ లె. నెలకు కేవలం పది వేల ఐదు వందల రూపాయల జీతంతో సేవలు అందిస్తున్న విఆర్ఎ ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కుటుంబ అవసరాలకు అప్పులు చేస్తున్న పరిస్థితి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారు. పదవిలో వచ్చాక అన్ని మరిచారు.14 రోజులుగా గా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్ఏలకు పెడన మండల ఆఫీస్ దగ్గర ఈరోజు జనసేన పార్టీ సంఘీభావం తెలియచేసింది.వీఆర్ఏల న్యాయమైన కోర్కెలను వెంటనే నెరవేర్చాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. పక్షాలు ఉద్యోగ సంఘాలతో కలిసి ఎలాంటి పోరాటానికైనా జనసేన సిద్ధంగా ఉంటుంది.ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు ఎస్ వి బాబు సమ్మెట, కోట నాగరాజు, పుల్లేటి దుర్గారావు, నవీన్ కృష్ణ, బత్తిన చందు నరేష్, దాసరి రవీంద్ర, మోటెపల్లి సురేష్, జనసేన బంటుమిల్లి మండల అధ్యక్షుడు ర్యాలీ సత్యనారాయణ, పాశం నాగమల్లేశ్వరరావు, శివమణి, అమ్మిశెట్టి సురేష్, సోమరాజు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు: జక్కా శ్రీనివాస్



పొన్నూరు ఫిబ్రవరి21( ప్రజాపాలన ప్రతినిధి) :సైక్లింగ్, కబడ్డీ, స్విమ్మింగ్ వంటి క్రీడల్లో రాణించటానికి గ్రామీణ యువతకు తెలికైనప్పటికీ ఆటలో మెళుకువలు మెరుగుపర్చుకోవటానికి కోచ్ ల సహాయం చాలా అవసరముందని, సరైన సదుపాయాలు లేకపోయినా క్రీడల్లో రాణిస్తున్న గ్రామీణ యువతకు అభినందనాలని, ఉపాధి కల్పనలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని కసుకర్రు గ్రామ మాజీ సర్పంచ్ జాతీయ కబడ్డీ క్రీడాకారుడు జక్కా శ్రీనివాస్ అన్నారు. పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో శాప్ సైక్లింగ్ లీగ్ జిల్లా సెలక్షన్ ట్రైల్స్ జరుగగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర నీటి పారుదల శాఖ డైరెక్టర్ దాసరి నారాయణ మరియు మాజీ సహస్రలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు విచ్చేసి జండా ఊపి ప్రారంభించారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ %యూూూ% గుంటూరు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సంయుక్త పర్యవేక్షణలో నిర్వహించిన ఈకార్యక్రమానికి టెక్నికల్ అబ్జర్వర్ గా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి లింగినేని శ్రీనివాస్ వ్యవహరించారు. %ఖ-14,ఖ-16, ఖ%-18 సీనియర్ బాల బాలికలకు జరిగిన ఈ పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు ఈనెల 27న బాపట్ల లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు జక్కా శ్రీనివాస్ తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్ లు అందజేశారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ పొన్నూరు మాజీ అధ్యక్షులు షేక్ ఖుద్దూస్, యాసిన్ బాబా, జిల్లా సైక్లింగ్ కోచ్ కనకారావు, చింతాయపాలెం స్కూల్ %భాజు% ముద్దన గోపి, కాకుమాను సాంబశివరావు, కిలారి శివప్రసాద్, తాళ్లూరి శివరావు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల దీక్షకు సంఘీభావం తెలిపిన గంగయ్య



కాళ్ల, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : కాళ్ల మండల తాహాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల నిరసన దీక్షకు ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ, బహుజన సమైక్య అధ్యక్షుడు సోడాదాసి గంగయ్య సోమవారం సంఘీభావం తెలియచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలు చాలా కాలంగా తమ న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వీఆర్ఏలతో చర్చలు జరిపి వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో బొల్లారపు ఎబ్రాజజక్ బాబు ,గాతల సందీప్ తదితరులతోపాటు కాళ్ల మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు బి. కన్నయ్య రాజు ఉపాధ్యక్షుడు.డి. చిట్టి మోజెస్ కార్యదర్శి టి. విద్యాసాగర్ ట్రెజరర్ పి గౌస్ బాష అన్ని గ్రామాలకు సంబంధించిన వీఆర్ఏలు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ తో సంపూర్ణ ఆరోగ్యం



ఉండి, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉదయం సాయంత్రం బాడీ బిల్డింగ్ చేస్తూ ఉంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని బిల్డర్ షేక్ బాజీ తెలిపారు. మండల కేంద్రమైన ఉండిలో సోమవారం బాడీ బిల్డింగ్, ఫిజిక్ మోడలింగ్ కాంపిటేషన్ షేక్ బాజీ ఆధ్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగూర్, వెంకటేష్ లు మాట్లాడుతూ. పూర్వీకులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి గల కారణం నిరంతరం శ్రమించే వాళ్లని అందుకే వాళ్లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటూ వంద సంవత్సరాల కాలంపాటు జీవించేవారని తెలిపారు. నేటి తరానికి శారీరక శ్రమ లేదని మానసిక ఒత్తిడికి అనారోగ్యం పాలు అవుతున్నారని అటువంటి వాళ్ళకి జిమ్ ఎక్సర్సైజ్ చాలా అవసరమని జిమ్ ఎక్సైజ్ వలన బాడీలోని అన్ని అవయవాలను కదిలించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతుందని వారు సూచించారు. ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరమని రోజుకి ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు దేహ దృఢత్వం పెరుగుతోందన వారు సూచించారు అందరికీ అందుబాటులో ఉండేలా ఉండి సాయిబాబా గుడికి ఎదురుగా షేక్ బాజీ ఆధ్వర్యంలో జిమ్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. నేడు కాంపిటీషన్లో విజేతలుగా నిలిచిన పలువురు వ్యక్తులకు ఫస్ట్ సెకండ్ తరుడు ప్రజలు అందించడం జరిగిందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కరాటి శ్రీను, పాటు పలువురు పాల్గొని షేక్ బాజీ ని అభినందించారు.

## సి.ఎస్.ఐ చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు



చందర్లపాడు ఫిబ్రవరి 21 ప్రజాపాలన ప్రతినిధి:చందర్లపాడు మండలం బొబ్బేల్లపాడు గ్రామంలో సి.ఎస్.ఐ చర్చి పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం స్థానిక పాస్టర్ కాలేబు అధ్యక్షతన జరిగినది. శంకు స్థాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు హా జరై నవ ధాన్యాలు వేసి శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అ ధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ ప్రత్యేక ప్రార్థన కా ర్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎ మ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మం లో బొ బ్బిళ్ళపాటి గోపాల కృష్ణ సాయి, కన్నెగంటి జీవరత్నం , డీనరి చైర్మన్ చంద్ర కుమార్, పాల్ రాజ్, పాల్ శంకర రెడ్డి, హానోకు, చందర్లపాడు వై ఎస్ ఆర్ సి పి నాయ కులు, గ్రామ సర్పంచి, గ్రామ పెద్దలు త దితరులు పా ల్గొన్నారు.

## జీవో 217 పై ప్రతిపక్షాల తప్పుదోవ: ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, ఫిబ్రవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : 217 జీవోపై ప్రతిపక్షాలు మత్స్యకారులను తప్పుదోవ పట్టిస్తున్నాయని సముద్రవేటకు వెళ్లే మత్స్యకారులకు గాని నర్సాపురం తీరప్రాంత మత్స్యకారులకు గాని జీవోతో సంబంధంలేదని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. 217 జీవోపై నరసాపురంలో జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ విమర్శలు చేసిన నేపథ్యంలో శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు తన కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 250 ఎకరాలు దాటిన చెరువులు దళారులు ఆక్రమంగా అనుభవిస్తుంటే మత్స్యకారులకు, ప్రభుత్వానికి ఆదాయం తీసుకురావడానికి ఈ జీవోను తీసుకొచ్చారని అన్నారు. దీనివల్ల మత్స్యకారులకు ప్రయోజనం జరుగుతుందని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల జీవనప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నం చేస్తున్నారని నరసాపురం నియోజకవర్గంలో మత్స్యకారులకు ఒక రాష్ట్ర చైర్మన్, జడ్పీటీసీ, మున్సిపల్ చైర్ పర్సన్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ల పదవులు ఇచ్చి గౌరవించామని అన్నారు. నియోజకవర్గంలో తనకు మొదటినుండి అండగా ఉండేది మత్స్యకారులేనని ఆయన తెలిపారు. సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో జీవనోపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నా మత్స్యకారులకు అండగా ఉండాలని ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది మత్స్యకార భరోసా పథకాన్ని అమలుచేయటం జరిగిందని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా నగదు జమచేయటం జరిగిందని ఆయన తెలిపారు. గత రెండేళ్లలో మత్స్యకారులకు రూ.2,11.71 కోట్లమేర లబ్ధి కలిగిందని ఈఏడాది మరో 119.87 కోట్లతో కలిపి మూడేళ్లలో రూ.331.58 కోట్ల మేర లబ్ధి చేకూరిందని అన్నారు. మత్స్యకారులకు 4 వేల నుంచి 10 వేలకు జీవన భృతి పెంచినమాట వాస్తవమా కాదా అని ఆయన ప్రశ్నించారు. గత హ రెండేళ్లుగా ఏటా క్రమం తప్పకుండా వేట నిషేధ సమయంలో భృతిని అందజేస్తూ మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల చొప్పున వారి కుటుంబాలకు అందజేయడం జరుగుతుందని మత్స్యకారులకు డీజిల్ పై సబ్సిడీని రూ.6 నుండి 9 కి పెంచినమాట వాస్తవమా కాదా అని ఆయన నిలదీశారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలని ఆలోచించిన ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన రెడ్డి మాత్రమేనని మత్స్యకారుల కొరకు 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. మత్స్య, ఆక్వా రంగాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర పాలక సభ్యులు పి డి రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ నేతలు బర్రి శంకర్, అంద్రాజు చల్లారావు, భూసారపు జయప్రకాశ్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం




అనకాపల్లి టౌన్ : ప్రజా పాలన ప్రతినిధి ,ఫిబ్రవరి 22: అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సోమవరం 21న స్థానిక అనకాపల్లి తుమ్మపాల నందు గల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో బ్రైట్ స్వచ్ఛంద సేవ సంస్థ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస్ రావు గారు సహా ఉపాధ్యాయులు సంస్థ ప్రతి నిధులతో కలిసి తెలుగు తల్లి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 వ సంవత్సరం నుండి ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించబడుతుంది అని,సమాజంలో అసమానతలు తగ్గించి ప్రపంచం లో అన్ని భాషలకు సమాన ప్రాధాన్యత ఇవ్వబడిందని పేర్కొన్నారు. యునెస్కో అధ్యయనం ప్రకారం అనేక వేల స్థానిక భాషలు ప్రతి ఏటా కనుమరుగైపోతున్నాయి అని వాటి పరిరక్షణకై కృషి చేసే నిమిత్తం ఈ దినోత్సవాన్ని ప్రతియేటా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ తమ యొక్క స్థానిక భాష మనుగడకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం సంస్థ కార్యదర్శి తాతిపూడి జయశ్రీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 40శాతం జనాభా వారు మాట్లాడే లేదా అర్థం చేసుకునే భాషలోనే విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఉపాధి అవకాశాల నిమిత్తం పరభాషలు నేర్చుకున్న అప్పటికీ మాతృభాషకు ఇవ్వవలసిన ప్రాధాన్యతను ఇచ్చి భావితరాలకు మాతృభాష మనుగడను కాపాడాలని తద్వారా భవిష్యత్ తరాలకు మాతృభాష ప్రాధాన్యతను చాటి చెప్పే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని ఆమె అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా తెలుగు భాషా అభ్యున్నతికి మరియు సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ గారు రమణి గారు మరియు రామ లక్ష్మి గారికి ఘనంగా సంస్థ ప్రతినిధులు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాతృభాషా ప్రాముఖ్యత పై నిర్వహించిన వ్యాసరచన పద్య పఠన మరియు ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొన్న వారికి బహుమతులు మరియు సర్టిఫికేట్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కళ్ళ శివ శంకర్ కార్యదర్శి తాతపూడి జయశ్రీ, ప్రతి నిధులు కిరణ్మయి, రమేష్ బాబు, ప్రదీప్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి శ్రీనివాస్ ,ఛైర్మన్ శ్రీ నివాస్, సహ ఉపాధ్యాయులు రమణి , రామ లక్ష్మి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి బోనాల మహొత్సవం



కంచికచర్ల ఫిబ్రవరి 21(ప్రజాపాలనప్రతినిధి): పట్టణం లో వేంచేసియున్న మహాలక్ష్మి ఆలయ లో జగన్మాత నామస్మరణతో మార్మోగాయి బోనాల వార్షికోత్సవం పురస్కరించుకొని నాలుగో రోజు సోమవారం మహి ళా భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు అ లాగే ఆలయ అర్చకులు కాకాని పవన్ కుమార్ (బా బీ) ఆధ్వర్యంలో మహా లక్ష్మీ అమ్మవారి కి లలిత సహస్ర నామ పారాయణ సామూహిక కుంకుమార్చ నలు నిర్వహించారు అమ్మ వారిని నెమలీక తో ప్ర త్యేక అలంకరణ చేశారు ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఈ సంవత్సరం లాగే ఈ సంవత్స రం కూడా మాఘ మాసంలో అమ్మవారికి బోనాల మ హొత్సవం నిర్వహించడం జరిగిందని ఈ మహొత్స వంలో అమ్మవారు నాలుగు రోజుల పాటు ప్రత్యేక అ లంకరణలతో దర్శనం ఇవ్వడం జరిగిందన్నారు అలా గే ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటిస్తూ మా స్కులు ధరించి సామాజిక దూరం పాటిస్తూ అమ్మ వారికి బోనాలు సమర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాకాని పవన్ కుమార్, శుబాను శర్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## తుది శ్వాస వరకు రాష్ట్ర అభివృద్ధి కోసమే తపించిన మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి: కొడాలి నాని



హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా మేకపాటి గౌతమ్ రెడ్డి తుది శ్వాస వరకు రాష్ట్ర అభివృద్ధి కోసమే తపించారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి నుండి జూబ్లీహిల్స్ లోని ఇంటి దగ్గరకు చేరుకున్న మేకపాటి గౌతమ్ రెడ్డి భౌతిక కాయాన్ని మంత్రి కొడాలి నాని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేకపాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పారు. కేబినెట్లో సహచర మిత్రుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. కుల, మత, ప్రాంత, వర్గాలకు అతీతంగా అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిత్వం మేకపాటి గౌతమ్ రెడ్డి సొంతమని చెప్పారు. దుబాయ్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న 24 గంటల లోపే మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం చెందడం తెలుగు రాష్ట్రాల ప్రజలను కలిచి వేసిందని చెప్పారు. దుబాయ్ ఎక్స్పో గురించి రాష్ట్ర ప్రజలతో స్వయంగా పంచుకోకుండానే మరణించడం బాధాకరమని తెలిపారు. మేకపాటి గౌతమ్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి కొడాలి నాని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# శామ్యూల్ రాజ్ ఆరోపణలు నిరాధారం



రాజమండ్రి సిటీ) ప్రజా పాలన ప్రతినిధి,ఫిబ్రవరి 22:రెవరెండ్ అక్కాబత్తుల శామ్యూల్ రాజ్ స్వయం ప్రకటిత సినడ్ అధ్యక్షుడని, ఆయన ఆంధ్రా ఎవాంజలికల్ లూథరన్ సంఘం (ఎఇఎల్స) నిబంధనలకు మేరకు ఎన్నిక కాలేదని శానిటోరియం సెల్మా ఎండర్సన్ మెమోరియల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ గెడ్డం డేవిడ్ నెల్సన్ బాబు ఆరోపించారు. శాంతి భద్రతల సమస్యల దృష్ట్యా హైకోర్టు ఐఎ నెం. 35 ఆఫ్ 2021 ప్రకారం గుంటూరు ఎఇఎల్సీ కార్యాలయంలోకి వెళ్లవద్దని ఏలియాకు చెప్పిందే తప్ప ఆయన మోడరేటర్ బిషన్ కాదని ఎక్కడా స్పష్టం చేయలేదన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలియా మోడరేటర్ బిషన్ ఎన్నికైన తరువాత ప్రత్యర్థి కొల్లాబత్తుల పరదేశి బాబు హైకోర్టులో కేసి వేసారన్నారు. ఆ వ్యాజ్యంతో సినడ్కు సంబంధం లేదని వెల్లడించారు. శామ్యూల్ రాజు ఆ విషయాలను వక్రీకరించి నిరాధార, అర్థరహిత ఆరోపణలను ఆయన స్థాయికి మించి చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఏడాది జూన్ 25వ తేదీన ఇంటిరిమ్ ఆర్డర్ను డిస్మిస్ చేస్తూ ఆంక్షలు ఎత్తివేయడం జరిగిందన్నారు. ఆ తరువాత పరదేశిబాబు, ఏలియాలు అదే ఏడాది అక్టోబర్ 14వ తేదీన ఒప్పందం చేసుకుని కేసులు ఉపసంహరించుకున్నారని తెలిపారు. శామ్యూల్ రాజు, ఆయన తోక బృందం చెవల కృపారావు, చెవల జాన్ మాణిక్యాలరావు, చెవల లూథర్ ఫెడ్రిక్లు అర్థసత్యాలు, అబద్ధాలు. ప్రచారం చేస్తూ విశ్వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తనకు మరొక రెండేళ్లు సర్వీసు ఉందని రిటైర్మెంట్ పొందాననే ప్రచారం సరికాదన్నారు. స్పెషల్ కన్వెన్షన్ ద్వారా ఎన్నికోబడి తన విధులను నిర్వహిస్తున్న రెవ.ఏలియాపై పదే పదే అబద్ధాలు చెబుతున్నారన్నారు. వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నామని వివరించారు. ఎఇఎల్సి నిబంధనల ప్రకారం జనవరి, ఏప్రిల్లో మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని, అలా కాకుండా కుటుంబం చేతులో తొత్తుగా మారి నవంబర్లో ఎన్నిక జరిగిందని తానే సినడ్ అధ్యక్షుడినని ఎఇఎల్సిని తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. శానిటోరియం సంఘంలో ఉన్న కొందరు సభ్యులను అడ్డుపెట్టుకుని అల్లర్లు సృష్టించి సంఘస్తుల విశ్వాసాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదన్నారు. చర్చి స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. తనకు రిటైర్మెంట్ వర్తించదని తెలిపారు. సభ్యులు గోడి మోజెస్ మాట్లాడుతూ ఏలియా ఎఇఎస్సి అధ్యక్షుడిగా నిబంధనల మేరకు ఎన్నికయ్యారని, దీన్ని పట్టించుకోకుండా శామ్యూల్ రాజు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఇఎల్సీకి సంబంధించిన వ్యవహారాన్ని వారు చూసుకుంటారని, సినడ్ అధ్యక్షుడినని చెప్పుకుంటున్న శామ్యూల్ రాజు ఈ విధంగా తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో చర్చి సభ్యులు కె.స్వరాజ్య లీల, డి. సంగీత, డి.శ్యామల, రిచర్డ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓలే కులధృవీకరణ పత్రాలు జారీచేయాలి...



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి,ఫిబ్రవరి 22 :ఆంధ్రప్రదేశ్లో రిజర్వ్ స్థానాల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నిక కోర్టు దృష్టిలో చెల్లదని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అయినాపురపు సూర్యనారాయణ అన్నారు. కుమారి మాధురి పాటిల్ కేసులో 1994 సెప్టెంబర్ 2న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదే ప్రకారం రెవెన్యూ డివిజనల్ అధికారులు కులధృవీకరణ పత్రాలు జారీచేయాల్సి ఉందన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తహశిల్దార్లు కులధృవీకరణ పత్రాలు జారీచేస్తున్నారని, అవి చెల్లవని ఆర్డీఓలు జారీచేయలేదనే కారణంగా కోర్టులు కేసులు కొట్టేస్తున్నాయని దీని వల్ల ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు 2016 ఏప్రిల్ 29న ఒక కేసులో తీర్పునిస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 141 ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాలను కింది కోర్టులన్నీ విధిలా పాటించాలని పేర్కొనడం జరిగిందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు మాత్రమే కులధృవీకరణ పత్రాలు జారీచేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా తహశీల్దార్లు కులధృవీకరణ పత్రాలను ఇస్తున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాలను విరుద్ధంగా ఉన్న ఈ కులధృవీకరణ పత్రాలు పరిగణనలోకి తీసుకోబోమని తీర్పునిస్తున్నారన్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం నమోదైన సెక్షన్లను తొలగించారని, పలు కేసుల్లో ఇదే విధానాన్ని కోర్టులు అనుసరిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం తాను రూపొందించిన కులధృవీకరణ పత్రాల జారీ నియమ నిబంధనలను సుప్రీంకోర్టు ముందు ఉంచిందని, 1997 మార్చి 10వ తేదీన ది ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ట్రైబర్ వెల్ఫేర్ వెర్సస్ లావేటి గిరి అండ్ అదర్స్ కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా గెజిట్లో ప్రచురించుకోవాలని ఆదేశాలు జారీచేసినా ప్రభుత్వం ఆ ఆదేశాలను పట్టించుకోకుండా తాను రూపొందించిన నియమాలను యధాతథంగా 1997 మే 12న గెజిట్ పబ్లికేషన్ చేసిందన్నారు. దాని ప్రకారం చూస్తే స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వ్ స్థానాల్లో తహశిల్దార్ ఇచ్చిన కుల ధృవీకరణ పత్రంతో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నిక కోర్టులో చెల్లదని, ఎవరైనా కోర్టుని ఆశ్రయిస్తే వీరి ఎన్నికతో పాటు ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నిక కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 1997 నాటి కులధృవీకరణ పత్రాల జారీ నిబంధనలు సవరించి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా తిరిగి నిబంధనలు జారీచేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు హైకోర్టులో 30/108తో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసిందని ప్రభుత్వం ఇప్పటివరకు కోర్టు కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని భారత న్యాయ వాదుల సంఘం (ఐఎఎల్), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. ఈ సమావేశంలో ఆదివాసీ మహాసభ అరగంటి వీరభద్రారెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉందుర్తి చిన్న, జిల్లా కార్యదర్శి కొంకి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ రెడ్డి కి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



మైలవరం ఫిబ్రవరి 21 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మా త్యులు గౌతమ్ రెడ్డి హఠాన్మరణం ని చింతిస్తూ కా ర్యాలయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అయన ఈ కార్యక్రమంలో లో ఒక పార్టీ నాయకులు కార్యక ర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ఎవరికి శాశ్వతం కాదు... మేము అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తెలుస్తాం

### మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణంలోని, 9 వ వార్డులోని రజక కాలనీ నందు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్స్ అభ్యర్థి రాయి పద్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఒంటిపులి వెంకట్, శిఖా నాగరాజు, ఇందూరి అనిల్ కుమార్, వాడ్డాల సాంబశివ రావు, గోపిదేశి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో "గౌరవ సభ – ప్రజా సమస్యల చర్చా వేదిక" కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 9వ వార్డు మాజీ అధ్యక్షులు అలా సీతారామిరెడ్డి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు , నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, ఇనగంటి జగదీష్ బాబు, గంగా శ్రీనివాస రావు, షేక్ కరిముల్లా(ముల్లా), చేవూరి కృష్ణమూర్తి, షేక్ యాసీన్, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మి, మారెళ్ల ఇందిరా, అద్దంకి అనిత భాయి, కూనల ప్రమీల, హనిఫా మరియు పలవురు ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన అన్ని పథకాలను రద్దు చేసి నవరత్నాలు పేరుతో తీసుకు వచ్చిన పథకాలు కూడా సరిగ్గా అమలు చేయక పోగా, ఎస్సి, ఎస్టీ, బి.సి, మైనార్టీ సోదరులు మా వాళ్లంటూ ఊకదంపుడు ప్రసంగాలు చేసిన జగన్ మోహన్ రెడ్డి, నేడు అదే వర్గాలకు కట్టిన యాభై రెండు ఎకరాల్లో ఇళ్లను ఎందుకు వారికి ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

## గుడివాడ దొండపాడు ప్రధాన రహదారికి మరమ్మత్తులు నిర్వహించాలి



గుడివాడ : అద్వానంగా ఉన్న గుడివాడ దొండపాడు ప్రధాన రహదారికి మరమ్మత్తులు నిర్వహించాలంటూ భవిష్యత్ భద్రత దళ కన్వీనర్ వై.వి మురళీకృష్ణ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీను కుమార్ కు వినతిపత్రాన్నిఅందజేశారు. మురళీకృష్ణ అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన ఆర్డివో శ్రీను కుమార్ సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి రహదారికి మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. రహదారి సమస్యపై స్థానికుల నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఇటీవల నిర్వహించామని, రోడ్డు వల్ల ప్రయాణికులు పడుతున్న అవస్థలను ఆర్డీవో దృష్టికి తీసుకురాగా రోడ్డు మరమ్మతులు ప్రారంభిస్తామని అధికారులు చెప్పినట్లు మురళీకృష్ణ మీడియాకు తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారి మరమ్మత్తుల పనులను త్వరితగతిన ప్రారంభించారని మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం పట్టించుకోవాలి అంటూ వి.ఆర్.ఏ లు ఒంటికాళ్ళమీద నిరసన



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి, ఫిబ్రవరి21:వీఆర్ఏ ల ధర్నా 14 వ రోజుకీ చేరుకుంది ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవాలి అంటూ ఆర్తనాదాలు చేస్తున్న ఇన్ని రోజులు గడిచిన మా పరిస్థితి ఏంటి.?గుడివాడ ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఓ చెట్టు పక్కనే ఎర్రటి ఎండలో ఒంటి కాళ్ల మీద నిలబడి చెట్ల కింద పడిగాపులు కాస్తున్న వీఆర్ఏలు

## అల్ట్రాటెక్ వారి సౌజన్యంతో డైనింగ్ హాల్ నిర్మాణా నికి శంకుస్థాపన:చైర్మన్ పెంటి శ్రీనివాసరావు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: సి మెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర హై స్కూల్ నందు డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన గావించారు ఈ సందర్భంగా రాష్ట్ర పేరెంట్స్ అసోసి యేషన్ చైర్మన్, పెంటి శ్రీనివాసరావు , మాట్లాడుతూ జగ్గయ్యపేట జీవి జే బాలుర హైస్కూల్ నందు మ ధ్యాహ్న భోజనం చేసే సమయంలో విద్యార్థిని వి ద్యార్థులు వర్షాలు వలన, ఎండల వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని స్థా నిక ప్రభుత్వ విప్పు శాసనసభ్యులు శ్రీ సామినేని ఉదయభాను దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పం దించి స్థానిక అల్ట్రాటెక్ సిమెంట్ యాజమాన్యం వా రితో మాట్లాడి, సుమారు 16.5 లక్షలతో షెడ్డు నిర్మా ణానికి అంగీకరించిన , పిమ్మట నేడు శంకుస్థాపన చే యడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే అల్ట్రాటెక్ వారు సీఎస్ఆర్ నిధుల నుండి మా స్కూల్ కి ని ర్మా ణానికి తెలిపినందుకు అల్ట్రాటెక్ వారికి, మరియు శా సనసభ్యులు వారికి , స్కూలు తల్లిదండ్రులు తరఫున ఉపాధ్యాయుల తరఫున విద్యార్థిని విద్యార్థులు తర ఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ హెచ్ఎం మాధవిలత, అల్ట్రాటెక్ హె చ్ఆర్ విభాగం నుండి ,పి వరప్రసాద్ ,జి రాజేష్ ,తల్లి దండ్రుల కమిటీ నుండి వైస్ చైర్మన్ నాగమణి, కృష్ణ వేణి, ఉపాధ్యాయుల నుండి హనుమంతరావు, శ్రీ హరి, నాగేశ్వరరావు ,కృష్ణయ్య ,శ్రీలక్ష్మి, శేషగిరిరావు ,బుజ్జమ్మ ,మౌలాలి, పీఈటీలు నాగేశ్వరరావు ,సౌధా లు ,లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంస్య విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు



సత్తెనపలి ప్రజాపాలన :ఛత్తీస్ ఘడ్ ఎదురుకాల్పుల్లో మృతి చెందిన అమరజవాన్ శాఖమూరి మురళీ కృష్ణ గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణ సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామంలో ప్రారంభోత్సవంలో పాల్గొన్న సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు.దేశాన్ని ప్రాణంగా చేసుకొని రక్షిస్తూ దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమర వీరుడైన శాఖమూరి మురళీకృష్ణ గారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



# నా కల .. నా ముందున్న లక్ష్యం అదే: అలియా భట్

బాలీవుడ్ భామల విషయానికి వస్తే అలియా భట్ 'పిట్టకొంచెం కూత ఘనం' అన్నట్టుగా కనిపిస్తుంది. తన పాత్రకి న్యాయం చేయడానికీ .. కొత్తగా కనిపించడానికి ఎంతమాత్రం వెనుకాడని స్వభావం ఆమె సొంతం. గ్లామర్ పరంగా .. నటన పరంగా తనకంటే మెరుగైన భామలు బాలీవుడ్ లో ఉన్నప్పటికీ అరుదైన అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆమె మహా నేర్పరి అంటూ ఉంటారు. పాత్ర ఎలాంటిదైనా చాలా కాన్ఫిడెంట్ తో చేస్తూ ముందుకు వెళ్లడం ఆమె ప్రత్యేకతని చెబుతుంటారు. ఒక వైపున స్టార్ హీరోల సరసన అందాల సందడి చేస్తూనే మరో వైపున నాయిక ప్రధానమైన కథలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వెళుతోంది. ఆమె తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'గంగూబాయి కథియావాడి' రెడీ అవుతోంది. ముంబై కామాటిపుర ప్రాంతానికి చెందిన ఒక వేశ్య కథ ఇది. ఈ పాత్రలో ఆమె అనేక వేరియేషన్స్ ను చూపించనుంది. అలాగే లుక్ పరంగా కూడా వైవిధ్యభరితంగా కనిపించనుంది. ఈ పాత్రలో తన బాడీ లాంగ్వేజ్ ను ఆమె మార్చుకున్న తీరు చూసి ఇప్పటికే చాలామంది షాక్ అవుతున్నారు. అంతగా ఆమె ఈ పాత్ర కోసం తనని తాను మార్చుకోవడం .. మలచుకోవడం కనిపిస్తోంది. ఈ నెల 25వ తేదీన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ లో అలియా చాలా బిజీగా ఉంది. తాను పోషించిన పాత్రను .. ఆ పాత్రలోని ప్రత్యేకతను .. అందుకోసం చేసిన సాధనను గురించి చెబుతూ ఈ సినిమాపై ఆసక్తిని .. అంచనాలను పెంచుతోంది. ఈ పాత్రలో తాను అంతగా ఇన్వాల్వ్ కావడానికి కారకురాలు శ్రీదేవి అంటూ ఆమె తాజా ఇంటర్వ్యూలో చెప్పింది. "శ్రీదేవి చాలా గొప్ప నటి .. ఒక వైపున గ్లామరస్ గా కనిపిస్తూనే మరో వైపున బరువైన పాత్రల్లోను అంతేలా మెప్పించడం ఆమెకి మాత్రమే సాధ్యమైంది. ఆమె ఏ పాత్రను పోషించినా ఏ మాత్రం ఆ గ్రేస్ తగ్గేది కాదు. శ్రీదేవి సినిమాలు ఎప్పుడు చూసినా .. ఎన్నిమార్లు చూసినా పాత్ర మాత్రమే తెరపై కనిపిస్తుంది. అలాగే ఆమె ఏ పాత్ర పోషించినా ఆ పాత్రపై తనదైన ముద్ర ఉంటుంది. అందుకే ఆమె పట్ల అభిమానం ఎవరిలోను ఎంతమాత్రం తగ్గలేదు. తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో తిరుగులేని స్టార్ హీరోయిన్ అనిపించుకోవడం మామూలు విషయం కాదు. అందుకే నేను ఏ పాత్రను పోషిస్తున్నా ఆమెనే స్ఫూర్తిగా తీసుకుంటాను. ఆమె మాదిరిగానే కష్టపడటానికి నా వంతు ప్రయత్నం చేస్తుంటాను. 'గంగూబాయి' సినిమా విషయంలోను అలాగే కష్టపడ్డాను. శ్రీదేవిలా పాన్ ఇండియా స్టార్ అనిపించుకోవడమే నా ముందున్న లక్ష్యం" అని ఆమె చెప్పుకొచ్చింది.




# పెళ్లికి ముందే రకుల్-జాకీ ఏడడుగులు!

రకుల్ ప్రీత్ సింగ్-జాకీ భగ్నానీ ప్రేమలో మునిగితేలుతోన్న సంగతి తెలిసిందే. మొదట్లో చాటు మాటు వ్యవహారాలు నెరిపినా తర్వాత రివీల్ కాక తప్పలేదు. ప్రస్తుతం ఇద్దరు లివ్ ఇన్ రిలేషన్ లో ఉన్నారు. ప్రేమ జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. ఖాళీ సమయం దొరికితే విదేశాలు చెక్కేస్తున్నారు. అదీ కుదరకపోతే భారత్ లోనే విహార యాత్రల్ని ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే జంటగా మాల్దీవుల అందాల్ని ఆస్వాదించి వచ్చారు. తాజాగా ఆగ్రా కోటల్ని చుట్టేస్తున్నారు. అయితే ఈసారి ప్రేమికులుగా సహచరుల పెళ్లికి జంట అతిధులుగా హాజరయ్యారు. బాలీవుడ్ దర్శకుడు లూ రాంజాన్స్ – అలీ వేదిల వివాహం ఫిబ్రవరి లో 20న ఆగ్రాలోని ఫ్లష్ హోటల్ లో నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంగా జంట ఆహ్వానం మేర కు రకుల్ –జాకీ కూడా జంటగానే హాజరయ్యారు. ఇద్దరూ వైట్ అండ్ వైట్ డిజైనర్ దుస్తుల్లో కొత్త జంటని తలపిస్తు న్నారు. ఒకరి చేయి ఒకరు పట్టుకుని నడుస్తున్న ఓ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. ఆ ఫోటో చూసిన నెటి జనులు పెళ్లికి ముందే జంటగా ఒకరి వేలు మరొకరు పట్టుకుని ఏడు అడుగులు వేసేసాం 'ంటూ కామెంట్లు పెడుతున్నారు. ప్రేమికుల్లా కాకుండా పెళ్లైన కొత్త జంటగా హాజరైనట్లు ఉందని అంటున్నారు. ఇలా వైట్ అండ్ వైట్ ధరించడం డ్రెస్ కోడ్ లా కనిపిస్తోంది. ఆ పక్కనే మరో మహిళ కూడా తెలుపు రంగు డిజైన్ దుస్తుల్లో కనిపిస్తున్నారు. ఆ కారణంగానే మ్యారేజ్ డ్రెస్ కోడ్ లా కనిపిస్తోంది. ఇక కెరీర్ పరంగా ఇద్దరు బిజీ గానే ఉన్నారు. రకుల్ నటిగా బిజీగా ఉంది. జాకీ హీరోగా కొన్ని సినిమాల్లో నటించాడు. కానీ సక్సెస్ కాలేదు. రెండేళ్లగా నటనకు దూరంగా ఉంటూ నిర్మాతగా బిజీ అయ్యాడు. ఇటీవల రిలీజ్ అయిన బెల్ బాటమ్ చిత్ర నిర్మాతల్లో జాకీ ఒకరు. ప్రస్తుతం బాలీవుడ్ లో ఐదారు సినిమాలు నిర్మిస్తున్నారు.



# రామ్ జోడీగా బాలీవుడ్ బ్యూటీని సెట్ చేసిన బోయపాటి!

బోయపాటి సినిమాల్లో భారీతనం ఉంటుంది .. భారీ తారాగణం ఉంటుంది .. మాస్ మసాలా అంశాలు ఉంటాయి. యూత్ ను ఆకట్టుకునే రొమాంటిక్ ట్రాక్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ ఆశించే డ్రామా ఉంటుంది. అందువలన ఆయన సినిమాలను అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తుంటారు. ఇటీవల వచ్చిన 'అఖండ' అదే విషయాన్ని మరోసారి నిరూపించింది. ఈ సినిమాలో ఆయన యాక్షన్ కీ .. ఎమోషన్ కి మధ్య ఆధ్యాత్మికతను కూడా లింక్ చేయడంతో కాసుల వర్షం కురిసేసింది. అలాంటి బోయపాటి ఆ తరువాత సినిమాను ఎవరితో చేయనున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఆయన తన నెక్స్ట్ సినిమాను రామ్ తో చేయనున్నాడనే టాక్ వినిపించింది. అది నిజమేనంటూ ఈ కాంబినేషన్ నుంచి ఎనౌన్స్ మెంట్ వచ్చింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించనున్నాడు. రామ్ కెరియర్ లోనే అత్యధిక భారీ బడ్జెట్ తో నిర్మితమవుతున్న సినిమా ఇది. తెలుగుతో పాటు తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు ముందుగానే ప్రకటించారు. అంటే రామ్ కెరియర్లో ఫస్టు పాన్ ఇండియా సినిమాగా దీనిని గురించి చెప్పుకోవచ్చు. ఈ సినిమాలో కథానాయికగా ఎవరికి ఛాన్స్ దక్కనుందనేది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా సినిమా అనగానే బాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న భామలపైకే అందరి దృష్టి వెళుతుంది. అందుకు కారణం .. అటు దక్షిణాదిన మార్కెట్ చేసుకోవడం తేలిక అవుతుంది. సహజంగానే ఉత్తరాది భామలకు దక్షిణాదిన కూడా మంచి క్రేజ్ ఉంటుంది. అందువల్లనే బోయపాటి కూడా ఈ సినిమాకు బాలీవుడ్ బ్యూటీని తీసుకోవాలనే ఆలోచన చేస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. ఆల్రెడీ 'పరిణీతి చోప్రాను తీసుకున్నట్టుగా ప్రచారం కూడా జరుగుతోంది. బాలీవుడ్ లో పరిణీతికి మంచి ఫాలోయింగ్ ఉంది. గ్లామర్ పరంగా మంచి మార్కులు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ నాయిక ప్రధానమైన కథలతోను ఆకట్టుకుంది. ఆ సినిమాల జాబితాలో 'మేరీ ప్యారీ బిందు' .. 'ది గర్ల్ ఆన్ ది ట్రైన్' .. 'సైనా' సినిమాలు అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. శ్రద్ధా కపూర్ .. అలియా భట్ .. అనన్య పాండే మాదిరిగా పరిణితీ చోప్రా కూడా ఈ ఏడాది తెలుగు తెరకి పరిచయమవుతుందన్న మాట. ఇక రామ్ విషయానికి వస్తే లింగుసామి దర్శకత్వంలో ఆయన చేస్తున్న 'ది వారియర్' ముగింపు దశకి చేరుకుంది. ఈ ద్విభాషా చిత్రం షూటింగ్ పూర్తికాగానే బోయపాటితో కలిసి ఆయన సెట్స్ పైకి వెళతాడు.



# సురేష్ బాబు తగ్గేదేలే అంటున్నారా?

సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు నిర్మాతగా చాలా సెలక్టివ్ గా సినిమాలు నిర్మిస్తుంటారు. కాంబినేషన్ కంటే కంటెంట్ ని నమ్మి సినిమాలు చేసే నిర్మాతల్లో సురేష్ బాబుది ప్రత్యేకమైన స్థానం. గడిచిన మూడు నాలుగేళ్లగా సురేష్ బాబు సినిమాల గ్రాప్ పరిశీలిస్తే తన ఫ్యామిలీ హీరోలతోనే సినిమాలు నిర్మించినట్లు కనిపిస్తోంది. కోవిడ్ మొదలైన తర్వాత ఆ వేగం కూడా తగ్గింది. వెంకటేష్ హీరోగా నటించిన నారప్ప, దృశ్యం-2 చిత్రాల్ని నేరుగా ఓటీటీలోనే రిలీజ్ చేసారు. థియేటర్లో రిలీజ్ చేయాలని ఒత్తిడి ఎదురైనప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా భవిష్యత్ సినిమా ఓటీటీదే అని ముందుకెళ్లిపోయారు. అటుపై ఏపీలో టిక్కెల్ ధరలు తగ్గడం.. టాలీవుడ్ ధపధపాలుగా సీఎం జగన్ మోహన్ రెడ్డి..మంత్రుల బృందంతో చర్చలు జరపడం వంటి పరిణామాల్ని సురేష్ బాబు ఓవైపు వాచ్ చేస్తూనే ఉన్నారు. ఈ భేటీల కు తొలి నుంచి సురేష్ బాబు దూరంగానే ఉన్నారు. వివాదం మొదలైన సమయంలో కల్పించుకున్నారు తప్పితే..అవి ముదిరే పరిస్థితిలో ఆయన పూర్తిగా దూరమయ్యారు. ఆ మధ్య డిస్ట్రిబ్యూటర్లు ఆందోళన చేసినప్పటికీ వాటిని పెద్దగా పట్టించుకోలేదు. మరి ఇలాంటి సన్నివేశాలు సురేష్ బాబు ఆలోచనలో మార్పులు తీసుకొచ్చాయా? అంటే అవుననే ప్రచారం సాగుతోంది. నిర్మాతగా సుదీర్ఘ ప్రస్థానం ఆయనది. దాదాపు మూడు దశాబ్ధాలుగా సినిమాలు నిర్మిస్తున్నారు. ఎంతో మంది హీరోలు..నిర్మాతలతో పనిచేసిన అనుభవం ఉంది. ఇక రాజకీయంగా సురేష్ బాబు..వెంకటేష్ ఏనాడు భాగమైంది లేదు. పరోక్షంగా ఏదైనా పార్టీకి మద్దతు ఇవ్వాలి తప్పితే ప్రత్యక్ష మద్దతు ఏనాడు లేదు. ప్రస్తుతం ఏపీలో చోటు చేసుకున్న పరిస్థితులు... ఇండస్ట్రీ లో ముసురుకుంటోన్న వివాదాలు వాచ్ చేస్తోన్న సురేష్ బాబు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలనుకున్నారో ఏమో! గానీ ఫిలిం ఛాంబర్ మీటింగ్ లు పెడుతున్నా...చిరంజీవి లాంటి ఉద్దండులు సీఎంని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నా సురేష్ బాబు మాత్రం తగ్గేదేలే అంటూ తనపని తాను చూసుకుంటున్నారు. సురేష్ బాబు వైఖరి చూస్తుంటే ప్రభుత్వం మారే వరకూ ఆయన సినిమాలు కూడా నిర్మించేలా కనిపించడం లేదని ఫిలిం సర్కిల్స్ లో సైతం గుస గుస వినిపిస్తోంది. ఆయనది ఒకరి దగ్గర తగ్గే మనస్తత్వం కాదని అంటున్నారు. ఓటీటీ భవిష్యత్ ని ముందే అంచనా వేసిన సురేష్ బాబు ఓటీటీ వరల్డ్ టాలీవుడ్ లో లాంచ్ అయిన తర్వాతే సినిమా భవిష్యత్ ఓటీటీదే అని ఉద్ఘాటించిన మొట్ట మొదటి నిర్మాత సురేష్ బాబునే. టెక్నాలజీ పరంగా సురేష్ బాబు అప్ డేట్ గా ఉంటారు. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందింపుచ్చుకోవాలని సహచరులకు చెబుతుంటారు. ఉన్న థియేటర్లు ఫంక్షన్ హాల్స్ గా మారుతోన్న తరుణంలో సురేష్ బాబు పూర్తిగా ఓటీటీ వైపు తమ సినిమాల్ని రిలీజ్ చేసే అవకాశం ఉందని తాజా సన్నివేశాల్ని బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం సురేష్ బాబు ఓ కోరియన్ చిత్రాన్ని సుదీర్ వర్మ దర్శకత్వంలో రీమేక్ చేస్తున్నారు. శాకిని దాకిణి టైటిల్ తో రీమేక్ అవుతుంది. కానీ సినిమా అప్ డేట్స్ మాత్రం లేవు.



# ధమాకా'లో రాజ్ తరుణే నటిస్తున్నాడట?



మాస్ మహా రాజా రవితేజ ప్రస్తుతం గ్యాప్ లేకుండా వరుస సినిమాలు చేస్తూ.. ఈ క్రమంలో నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ధమాకా చేస్తున్నాడు. అయితే, ఈ సినిమాలో ఓ కీలక పాత్ర ఉందని.. ఆ పాత్రలో యంగ్ హీరో రాజ్ తరుణ్ నటించబోతున్నాడని గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ పాత్రలో నిఖిల్ కనిపించబోతున్నాడు అని అన్నారు. కాగా తాజాగా ఈ పాత్రలో రాజ్ తరుణే కనిపించబోతున్నాడు అని తెలుస్తోంది. అయితే, ఈ వార్త పై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ప్రస్తుతానికి అయితే రాజ్ తరుణ్ హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. మరి ఈ సినిమాలో రాజ్ తరుణ్ నటిస్తే కెరీర్ కి ప్లస్ అవుతుంది. ఇక ఈ సినిమాలో రవితేజ కొత్తగా కనిపిస్తాడని తెలుస్తోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేసిన 'క్రాక్' సినిమాతో రవితేజకు పూర్వవైభవం వచ్చింది. కాకపోతే రవితేజ ఖిలాడి సినిమాతో మళ్ళీ ఫ్లాప్ ట్రాక్ లోకి వచ్చాడు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com